


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 26-12-2023 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 87 పేజీలు : 08 వెల : 1 రూపాయి



సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్ సీఎస్ఐ చర్చిలో ప్రార్థనల అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రార్థనల అనంతరం సీఎం జగన్, వైఎస్ విజయమ్మ కేక్ కట్ చేశారు. పులివెందులలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్, కుటుంబ సభ్యులు.

## కొత్త క్రిమినల్ బిల్లులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం



న్యూఢిల్లీ: ఐపీసీ సీఆర్‌పీసీ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానంలో పార్లమెంటులో కేంద్రం ఇటీవల తీసుకువచ్చిన భారతీయ సాక్ష్య సంహిత-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత-2023, భారతీయ న్యాయ సంహిత-2023 బిల్లులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారంనాడు ఆమోదముద్ర వేశారు. దీంతో ఈ బిల్లులు చట్టరూపం దాల్చాయి. బ్రిటిష్ కాలంనాటి ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన మూడు బిల్లులు ఇటీవల జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మూజువాణి ఓటుతో ఉభయసభల ఆమోదం పొందాయి. క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులను ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈ బిల్లులతో ప్రజా సంక్షేమం, సేవలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామన్నారు. సంస్కరణలు తీసుకురావాలన్న తమ సంకల్పానికి ఈ బిల్లులు సంకేతమని చెప్పారు. కొత్త చట్టాలు కేవలం శిక్షలు విధించడమే కాకుండా న్యాయాన్ని అందించడమే లక్ష్యంగా రూపొందించినట్టు చెప్పారు. పేదలకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు.

## హుకుంచంద్ మిల్ వర్కర్లకు న్యాయం..

### రూ.224 కోట్ల బకాయిలు విడుదల చేసిన మోదీ



న్యూఢిల్లీ: బకాయిల కోసం మధ్యప్రదేశ్ లోని హుకుంచంద్ మిల్ వర్కర్లు చిరకాలంగా చేస్తున్న డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది. కార్మికులకు ఇవ్వాల్సిన రూ.224 కోట్ల బకాయిల మొత్తం చెక్కును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందజేశారు. సోమవారంనాడు ఈ చెక్కును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అఫీషియల్ లిక్విడేటర్, హుకుంచంద్ మిల్ కార్మిక సంఘం ప్రతినిధులకు పీఎం అందించారు. హుకుంచంద్ వర్కర్ల చిరకాల పెండింగ్ డిమాండ్‌ను సెటిల్ చేసేందుకు ఇండోర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈరోజు సుపరిపాలనా దినోత్సవం తరుణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రూ.224 కోట్ల చెక్కును అప్పగించామని చెప్పారు. రాబోయే రోజుల్లో మిల్లు కార్మికులందరికీ ఆ మొత్తం అందుతుందని చెప్పారు. "మీరు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం నాకు తెలుసు. కానీ, ఇప్పుడు మీకు ఎంచో ఉజ్వల భవిష్యత్తు ఉంది. కార్మికులకు న్యాయం జరిగిన డిసెంబర్ 25వ తేదీని ఇండోర్ ప్రజలంతా గుర్తుపెట్టుకుంటారు" అని

తరువాయి 2లో..

## మళ్లీ కోరలు చాచుతున్న కరోనా..

### భారీగా పెరిగిన జెఎన్1 సబ్‌వేరియంట్ కేసులు



దిల్లీ: నిన్న మొన్నటిదాకా కేసులు పెద్దగా నమోదవ్వని తరుణంలో.. కరోనా వైరస్ నుంచి దాదాపు విముక్తి లభించిందని అంతా అనుకున్నారు. కానీ.. ఇంతలోనే ఈ వైరస్ మరోసారి కోరలు చాచడం మొదలుపెట్టింది. గతకొన్ని రోజుల నుంచి మన భారతదేశంలో కరోనా కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే యాక్టివ్‌గా ఉన్న కరోనా కేసుల సంఖ్య 4,058కి చేరింది. దీనికితోడు.. జేఎన్1 సబ్‌వేరియంట్ కూడా విజృంభిస్తోంది. ఇప్పటిదాకా ఈ కొత్త వేరియంట్ కేసులు 63కి పెరిగాయని కేంద్ర ఆరోగ్య శాఖ సోమవారం వెల్లడించింది. ఒక్క గోవాలో మాత్రమే 34 కేసులు వెలుగు చూశాయి. ఇక మహారాష్ట్రలో 9, కర్ణాటకలో 8, కేరళలో 6, తమిళనాడులో 4, తెలంగాణలో 2 కేసులో బయటపడ్డాయి. దేశవ్యాప్తంగా చూసుకుంటే.. గడచిన 24 గంటల్లో 628 కరోనా కేసులు నమోదు అవ్వగా, కేరళలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. దీంతో.. కరోనావైరస్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 5,33,334కి చేరింది. మరోవైపు.. కొత్తగా వచ్చిన సబ్‌వేరియంట్ జేఎన్1 గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది ఇంకా పరిశీలనలో ఉందని వైద్య నిపుణులు చెప్తున్నారు. ఈ జేఎన్1 వేరియంట్ సోకిర వారిలో స్వల్ప లక్షణాలే

తరువాయి 2లో..

## 'వాడీవేడీ చర్చలో ఉన్నా.. నవ్వులు పూయించగలరు'...

### వాజ్‌పేయీ జయంతి వేళ మోదీ నివాళి



దిల్లీ: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ 99వ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని నరేంద్రమోదీ నివాళులు అర్పించారు. సోమవారం దిల్లీలోని రాష్ట్రీయ స్మృతి స్థల్ సమీపంలో నిర్మించిన సదైవ్ అటల్‌ను సందర్శించారు. మాతృభూమి పట్ల వాజ్‌పేయీ చూపిన అంకితభావం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి అని మోదీ కొనియాడారు. ఈ దేశ నిర్మాణాన్ని వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే వాజ్‌పేయీ జీవితంలోని వివిధ ఘట్టాల సమాహారంగా ఉన్న వీడియోను మోదీ ట్విటర్ వేదికగా షేర్ చేశారు. ఆ వీడియోకు మోదీ గళం అందించారు. 'దేనిలోనైనా హాస్యాన్ని వెతకగల సామర్థ్యం వాజ్‌పేయీ సొంతం. పార్టీ సమావేశాల్లో వాతావారణం వేడెక్కుతున్న సమయంలో.. ఒక జోక్ పేల్చి నవ్వులు

తరువాయి 2లో..

## వాజ్‌పేయీకి నివాళులర్పించిన తెదేపా అధినేత చంద్రబాబు



అమరావతి: మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతి సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబు నివాళులర్పించారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వాజ్‌పేయీది రాజకీయాలకు అతీతంగా కీర్తించే వ్యక్తిత్వమని కొనియాడారు. ఆయనతో గడిపిన ప్రతిక్షణం నేర్చుకోవడానికి గొప్ప అవకాశమిచ్చిందన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మించాలని వాజ్‌పేయీ ఆకాంక్షించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ హయాంలో ఆయన కల సాకారం కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు. వాజ్‌పేయీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వాజ్‌పేయీ జయంతిని సుశాసన్ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచాలి

### - రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్. వి. సూర్య భాస్కరం




విశాఖపట్నం, డిశంబరు 24: వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్. వి. సూర్య భాస్కరం తెలిపారు. ఆదివారం సాయంత్రం జిల్లా ఆహార సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం ఆర్.కె.బీచ్ కాళీమాత గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్. వి. సూర్య భాస్కరం , జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జి.తనుజా రెడ్డి, జి.వెంకటేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల కమిషన్ మెంబర్ సీహెచ్. వి. సూర్య భాస్కరం మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం వినియోగదారుల కమీషన్ ను జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఏర్పాటు చేసిందని ఆమె తెలిపారు. తయారీ సంస్థలపై పిర్యాదులకు సంబంధిత శాఖల వివరాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విక్రయ సంస్థలు, తయారీ, సేవా సంస్థల మోసాలను కమీషన్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం పొందవచ్చని ఆమె సూచించారు. మోసాలకు పాల్పడే వారిపై శిక్ష ఉంటుందని, వినియోగదారులకు తగిన నష్టపరిహారం అందుతుందని ఆయన చెప్పారు. 2019 వినియోగదారుల చట్టంలో ఇ కామర్స్ లావాదేవీలను చట్టం పరిధిలోకి తీసుకువచ్చారని చెప్పారు. వినియోగదారుల కమిషన్కు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జి.తనుజా రెడ్డి మాట్లాడుతూ మనం కొనుగోలు చేసిన వస్తువు సరిగా లేకపోయినా , నాణ్యత లోపించిన వినియోగదారుల కమిషన్ నందు ఫిర్యాదు చేయవచ్చునని అందుకుగాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు. బిల్డర్లు ఇండ్లు సరిగా నిర్మించకపోయినా, సమయానికి అందించలేకపోయినా కూడా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. వినియోగదారుల హక్కులకు సంబంధించిన కేసులను మూడు నెలలలో వ్యవధిలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీలు కారణంగా కేసులు త్వరితగతిన పరిష్కారం జరుగుటలేదన్నారు. కేసులు సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం కూడా ఉపయోగించుకోవచ్చునని,

తరువాయి 2లో..




# రాంకీ యాజమాన్యం మొండి వైఖరి మానుకోవాలి

## నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలి

## రైతన్నలు నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన బోద్దపు




పరవాడ :-రాంకీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి అని వైఎస్ ఆర్ సి పి మాజీ మండల అధ్యక్షులు బొద్దపు చిన్నారావు డిమాండ్ చేశారు. పరవాడ మండలంలో పరవాడలో పెద్ద చెరువు వద్ద రైతుల నిర్వహిస్తున్న 16వ రోజు దీక్షలను వైఎస్ఆర్సిపి మండల మాజీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు సందర్శించి మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా బొద్దపు చిన్నారావుమాట్లాడుతూ రాంకీ యాజమాన్యం అక్రమంగా చెరువుల్లోకి సిఈటిపి నుండి వ్యర్థ రసాయనాలను విడిచి పెడుతున్నారని దీనివలన మత్స్య సంపద నాశనం అవుతుందని, వ్యవసాయం పండడం లేదని, పాడిపశువులు చూలి నిలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఫార్మా కంపెనీలు పొల్యూషన్ వెదజల్లుతున్న కంపెనీలు వలనా గ్రామంలో ఉన్న ప్రజలు కు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని క్యాన్సర్ ఊపిరితిత్తులు కిడ్నీ చర్మ శ్వాసకోస సంబంధ జబ్బులతో ఈ కాలుష్యంతో అల్లాడుతున్నారని రాంకీ యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తిన స్థానిక నేతలు యాజమాన్యానికి అండగా నిలవడం వల్లనే ఈ ప్రాంతంలో ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు రోడ్డుని పడవలసిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజలు నేతలు చేస్తున్న కార్యక్రమాల్ని గమనిస్తున్నారని ప్రజలే చరిత్ర నిర్మాతలు అనే విషయాన్ని నాయకులు గ్రహించాలని హెచ్చరించారు. తగిన విధంగా వీరికి బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టకపోతే రాంకీ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఎస్ఎస్ నాయుడు,గోపి,పైలనాయుడు, జి శ్రీనివాసరావు,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

## శివ శివాని పాఠశాలలో క్రీడా వార్షికోత్సవ వేడుకలు




పరవాడ :-పిల్లల శారీరక, మానసిక వికాసంలో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలని ఉక్కునగరం సెక్టార్ 9 లో ఉన్న ప్రముఖ విద్యా సంస్థ శివ శివాని సి .బి .ఎస్ .ఈ పాఠశాలలో 24 ఆదివారం పాఠశాల ప్రాంగణంలో క్రీడా వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉషా సంపతి, జనరల్ సెక్రెటరీ సుధీర్ కుమార్ సంపతి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాక్షి సంపతి, ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు. టార్చ్ రన్ తో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో శివ స్తుతి, ఎన్ సి సి విద్యార్థుల బృందం నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిట్టి చిట్టి చిన్నారుల నృత్యాలు, చిన్నారి పిల్లలు పువ్వులుగా చేసిన సన్ ఫ్లవర్ డాన్స్ అందరినీ అలరించాయి. విద్యార్థుల ఆత్మరక్షణకు. ఆత్మస్థైర్యానికి దోహదపడే కేరళ సాంప్రదాయ యుద్ధ క్రీడ అయినా కలరి పట్టు లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాక్షి సంపతి విద్యార్థులకు స్వయంగా శిక్షణ ఇచ్చి ఆ కళను ప్రదర్శించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు గారు వార్షిక పాఠశాల నివేదికను తెలియజేయడంతో పాటు జిల్లా ,రాష్ట్ర స్థాయిలలో క్రీడల్లో రాణించి ,గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## శ్రీ పోలమాంబ అమ్మవారి నెల పండుగ సందర్భంగా అన్నసమారాధన



భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి ఎగువపేట మత్స్యకారుల ఆరాధ్య దైవం శ్రీ పోలమాంబ అమ్మవారి నెల పండుగ మహోత్సవము గ్రామాభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో పోలమాంబ గుడి ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నరసింగరావు, సెక్రెటరీ వాసుపల్లి కొండబాబు, కోశాధికారి కొండబాబు, ఆర్గనైజర్ అల్లిపిల్లిఅప్పారావు, గౌరవ అధ్యక్షులు మైలపల్లి షణ్ముఖరావు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి ముత్తం శెట్టి మహేష్ , టిడిపి ఇన్చార్జి కోరాడ రాజబాబు , జనసేన ఇన్చార్జి పంచకర్ల సందీప్, వైఎస్ఆర్సిపి, టిడిపి, జనసేన నాయకులు విచ్చేశారు. వారికి గ్రామాభివృద్ధి సేవా సంఘం నాయకులు దుస్సాలువాలతో సత్కరించి శ్రీ పోలమాంబ అమ్మవారి ప్రసాదాలు, జ్ఞాపికలు అందజేసారు. ఈ అన్న సమారాధన లో సుమారు నాలుగు వేలమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు వాసుపల్లి గరగయ్య కోడ సింహాద్రి, అల్లి పిల్లి అప్పలస్వామి, వాసుపల్లి కొండలరావు,వాసుపల్లి ప్రసాదు, వాసుపల్లి దాసు మాస్టర్, పైడిపల్లి నర్సింగరావు, అల్లిపిల్లి వేణుబాబు, కారి చిన్నారావు, వాసుపల్లి అనీల్, వాసుపల్లి దాసు, అల్లిపిల్లి శ్రీను, కందివలస శ్రీను మాస్టర్, చింతకాయల అశోక్, అల్లిపిల్లి అనీల్ పాల్గొన్నారు.

## బరోసా లవ్ ఫర్ హ్యూమానిటీ లిటిల్ హగ్స్ బాలల సంరక్షణ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు

భీమునిపట్నం: విజయభాను న్యూస్ : బరోసా లవ్ ఫర్ హ్యూమానిటి లిటిల్ హగ్స్ బాలల సంరక్షణ కేంద్రం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంజ్యూమర్ నేషనల్ రైట్స్ డే సందర్భంగా స్టేట్ కంజ్యూమర్ రైట్స్ రెడ్రెసల్ కమీషన్ టు జడ్జి సూర్య భాస్కరం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కంజ్యూమర్ రైట్స్ పై కంజ్యూమర్ చట్టం పై అవగాహన నిర్వహించారు. అనంతరం బాలల మధ్య కేక్ కట్ చేయించారు . అనంతరం నవంబర్ 22 న విశాఖపట్నం లో సంగం శరత్ థియేటర్ దగ్గర స్కూల్ పిల్లల ఆటో యాక్సిడెంట్ లో వెంటనే స్పందించి పిల్లల ప్రాణాలు కాపాడిన భీమిలి జోన్ మున్సిపల్ వాటర్ సప్లై డిపార్ట్ మెంట్ లో ఉద్యోగం చేస్తున్న వై. శివ కి జడ్జి వెంపాడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు వెంపాడ శ్రీనివాసరెడ్డి , అట్టాడ అవినాష్ చేతుల మీదుగా సన్మానం చేసి బుద్దుడు విగ్రహం బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఫాబ్ ఆర్థిక సహాయం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ క్రిస్మస్ సందర్భంగా తగరపువలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వియ్యపు మేఘనకు ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యంలో పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తండ్రి ఆసరా లేక కుటుంబం ఇబ్బందుల్లో ఉందని తెలుసుకుని ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి సభ్యులు తక్షణమే స్పందించి విద్యార్థినికి చదువు నిమిత్తం ధన సహాయాన్ని అందించారు. తమ పరిస్థితి తెలుసుకుని తమని ఆదుకున్న ఫాబ్ సభ్యులకు వియ్యపు మేఘన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి సభ్యులు సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, పాస్టర్ ఐజాక్, విద్యార్థిని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

గౌరవ వందనం స్వీకరిస్తున్న డిఐజి హరికృష్ణ

విశాఖపట్నం రేంజ్ డిఐజి హరికృష్ణ

పలాసల : శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ హెచ్చరించారు. కాశీబుగ్గ డిఎస్సి కార్యాలయం, సర్కిల్ పోలీస్‌ను ఆదివారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆయన పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. అలాగే డిఎస్పి కార్యాలయంలో డివిజన్‌కు సంబంధించిన మొత్తం పోలీస్ స్టేషన్ల వారీగా తనిఖీలు చేపట్టారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుల విభాగంలో రికార్డులు పరిశీలించి నిత్యం నమోదు అవుతున్న కేసులు నమోదు చేయాలని సూచించారు. అంతకుముందు డిఐజికి పోలీసులు గౌరవ వందనాన్ని సమర్పించారు. ఈయన వెంట డిఎస్పి నాగేశ్వరరెడ్డి, సిఐలు నవీన్‌కుమార్, శంకరరావు, మల్లేశ్వరరావు ఉన్నారు.

## పుంగనూరు చరిత్ర” పుస్తకావిష్కరణ

- 76 ఏళ్ల రామచంద్రారెడ్డి ఆదర్శనీయులు
- అంబేద్కర్ యూనివర్సిటీ వీ.సి ఆచార్య హనుమంతు లజపతిరాయ్



ఆంధ్రుల చరిత్రలోని అంతర్లీనంగా డాక్టర్ ఎం రామచంద్రారెడ్డి రాసిన “పుంగనూరు చరిత్ర నాతో నేను” పుస్తకాన్ని ఆదివారం డాబాగార్డెన్ స్థానిక హోటల్ లో ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా అంబేద్కర్ యూనివర్సిటీ శ్రీకాకుళం వైస్ చైర్మన్ ఆచార్య హనుమంతు లజపతిరాయ్ ముఖ్యఅతిథిగా హాజరై విడుదల చేసి తొలి కాపీ పుస్తకాన్ని అంతర్మదనం రచయిత డి.వి. సూర్య రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 ఏళ్లలో కూడా శ్రమించి ఆయన జన్మించిన పుంగనూరు చరిత్రను పుస్తక రూపంలో రాసి విస్తృతపరచడం ఆదర్శనీయమన్నారు.

శ్రీ శ్రీ నడయాడిన విశాఖలో రామచంద్రారెడ్డి తో ఉన్న తత్సంబంధం మేరకు ఇక్కడ విడుదలను చేయడం జరిగిందని చెప్పారు. చరిత్ర అనేది అన్ని ప్రాంతాలకు అవసరమని, ఒక ప్రాంత చరిత్ర మరొక ప్రాంతానికి తెలియడం వల్ల చర్చ జరుగుతాదన్నారు. దానివల్ల ప్రజల అవగాహనతో పాటు టూరిజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పుంగనూరు చరిత్ర విశాఖలో చర్చిస్తున్నామని, అలాగే ఉత్తరాంధ్రలో ఎన్నో చారిత్రక కట్టడాలు, కవులు, రచయితలు ఉన్నారని, ఇరువురి ప్రాంతాల సత్సంబంధం ఉందన్నారు. రామచంద్రారెడ్డి రాసిన పుస్తకంలో అనేక సంక్లిష్టమైన చరిత్ర ఉందన్నారు. 6000 సంవత్సరాల మానవ చరిత్రలో ఎన్నో అంశాలు చరిత్ర దాగి ఉందన్నారు. సముద్రంలో నీటి బుడగ లాంటి జీవితంలో మన చరిత్ర కొంతైనా తెలుసుకోవాల్సి ఉందన్నారు.

రామచంద్ర రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి మాట్లాడుతూ విశాఖ వాసులు కొత్త విషయాలపై తెలుసుకోవడం ఆసక్తి ఎక్కువన్నారు. కవులకు పెద్ద పీట వేసిన విశాఖలో ఎంతో అనుబందం ఉందన్నారు. పుంగనూర్ లో చరిత్ర కలిగిన ఆలయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ పుస్తకంలో పుంగనూరి చారిత్రక కట్టడాలు తోపాటు, చరిత్రగాంచిన ఆలయాల విశేషాలు పొందుపరిచారు అన్నారు. ఈ సమావేశంలో

డాక్టర్ చైతన్య రెడ్డి, డాక్టర్ లక్ష్మి సంగీత, ఐటీ మార్కెటింగ్ హెడ్ సురేష్ బాబు పాల్గొన్నారు.

# హుకుంచంద్ మిల్ వర్కర్లకు న్యాయం..

మోదీ అన్నారు. ఇండోర్‌లోని హుకుంచంద్ మిల్ 1992లో మూతపడింది. అప్పట్నించీ కార్మికులు తమ బకాయిల కోసం న్యాయపోరాటం సాగిస్తూ వచ్చారు. ఇటీవలే మధ్యప్రదేశ్ ప్రభుత్వం సెటిల్‌మెంట్ ప్యాకేజీ కోసం సంప్రదింపులు సాగించింది. కోర్టులు, కార్మిక సంఘాలు, మిల్ వర్కర్లతో సంప్రదింపులు జరిపి విజయవంతంగా సెటిల్‌మెంట్ ప్యాకేజీ తెచ్చింది. ఈ సెటిల్‌మెంట్ ప్లాన్ ప్రకారం కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలన్నీ మధ్యప్రదేశ్ ప్రభుత్వమే చెల్లిస్తుంది. మిల్లు భూమిని తమ అధీనంలోకి తెచ్చుకుని, రెసిడెన్సియల్, వాణిజ్య సముదాయాలను డవలప్ చేస్తుంది.

# వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచాలి

లేదా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకొనవచ్చునని తెలిపారు. జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జి.వెంకటేశ్వరి వస్తులోపం, సేవాలోపం జరిగినప్పుడు నష్టపరిహారం పొందేహక్కు ప్రతి వినియోగదారునికి కలదన్నారు. మనిషి పుట్టిన దగ్గరనుండి చనిపోయెవరకు ప్రతి పనిలోను సేవలు పొందుతున్నాడని, వినియోగదారులలో పశ్నించే తత్వం రానాలన్నారు. దేశ అభివృద్దిలో వినియోగదారుడే కీలకమని తెలిపారు. కేసులు త్వరగా పరిష్కరించుటకు ప్రభుత్వ శాఖల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ముందుగా తూనికలు కొలతలు శాఖ, జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ, , జిల్లా డ్రగ్ కంట్రోల్, బి.ఐ.ఎస్., ఐ.ఒ.సి., సివిల్ సప్లయి శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించారు. ఐ.ఒ.సి సంస్థ వారి శాఖాపరంగా అందిస్తున్న సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం వినియోగదారుల హక్కులపై నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయి అధికారి సూర్యప్రకాశ్ రావు, తూనికలు కొలతలు శాఖ, జిల్లా ఫుడ్ సేఫ్టీ, జిల్లా డ్రగ్ కంట్రోల్, బి.ఐ.ఎస్ అధికారులు పాల్గొన్నారు. సివిల్ సప్లయి అధికారులు, వినియోగదారుల సంఘ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## మళ్లీ కోరలు

# చాచుతున్న కరోనా..

కనిపిస్తున్నాయని.. బాధితులు త్వరగా కోలుకునే అవకాశం ఉందని చెప్తున్నారు. ఈ కొత్త వేరియంట్ బారిన పడిన 79 ఏళ్ల మహిళ.. ఇంట్లోనే ఉండి పూర్తిగా కోలుకున్నారని, ఇప్పుడు ఆరోగ్యంగానే ఉన్నారని గుర్తు చేశారు. ఈ కొత్త వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతున్న మాట వాస్తవమే కానీ.. మరీ ప్రమాదకరమైనది కాదని పేర్కొంటున్నారు. మరోవైపు.. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాల్లో పలురకాల వేరియంట్లు బయటపడ్డాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) వెల్లడించింది. అమెరికా, చైనా, సింగపూర్‌లతో పాటు భారత్‌లో కూడా ఎన్నో కేసులు నమోదు అయ్యాయని.. అయితే ఈ వేరియంట్లు పెద్దగా ప్రభావం చూపలేదని పేర్కొంది. తాజాగా వచ్చిన జేఎన్1 వేరియంట్ కూడా ప్రజల ఆరోగ్యంపై పెద్దగా ప్రభావం చూపదని స్పష్టం చేసింది. అయితే.. ప్రజలు ముందుజాగ్రత్త చర్యలు తప్పకుండా తీసుకోవాలని సూచించింది. అటు.. కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్ర ప్రభుత్వాల్ని అప్రమత్తం చేసింది. కొవిడ్ నియంత్రణ చర్యలపై దృష్టి సారించాలని ఆదేశించింది. రాష్ట్రాలకు సహకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా తెలిపారు.

## ‘వాడీవేడీ చర్చలో ఉన్నా..

## నవ్వులు పూయించగలరు’...

పూయించేవారు. ఆయనకు ప్రతి విషయంపై అవగాహన ఉండేది’ అని మోదీ ప్రశంసించారు.

క్రీస్తు బోధనలను స్మరించుకుందాం: మోదీ

సమాజానికి దిశా నిర్దేశం చేయడంలో, సేవా భావాన్ని పెంపొందించడంలో క్రైస్తవ సమాజం కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇదే విషయాన్ని యావత్ దేశం గర్వంగా చెబుతుందన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆ వర్గానికి చెందిన కొంతమంది ప్రతినిధులతో ప్రధాని మోదీ తన నివాసంలో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాజంతో తనకున్న అనుబంధాన్ని, గతంలో పోప్‌తో భేటీ అయినప్పటి విషయాలను గుర్తుచేసుకున్నారు. పేద, అణగారిన ప్రజలకు సేవ చేయడంలో క్రైస్తవులు ముందుంటారని ప్రధాని మోదీ కొనియాడారు. ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపడతారన్నారు. సేవ, కరుణ ఏసుక్రీస్తు జీవన సందేశమని.. సమాజంలోని అన్ని వర్గాల శ్రేయస్సు కోసమే ఆయన పని చేశారన్నారు. తమ ప్రభుత్వ అభివృద్ధి ప్రయాణంలో ఆయన విలువలు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. సహకారం, సమన్వయం అనే స్ఫూర్తితో తమ ఉమ్మడి విలువలు, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడంపై ప్రజలు దృష్టిపెట్టాలని పిలుపునిచ్చారు.

# అయోధ్య ప్రాణప్రతిష్ఠకు 84 సెకన్ల అద్భుత ముహూర్తం



అయోధ్య: ఉత్తర్ ప్రదేశ్‌లోని అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనకు జనవరి 22వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో మంచి ముహూర్తం ఉందని జ్యోతిషులు తెలిపారు. 84 సెకన్లపాటు శుభ గడియలు ఉన్నాయని, ఆ సమయంలో ప్రతిష్ఠాపన జరిగితే దేశం పేరు మార్మోగిపోతుందని పేర్కొన్నారు. ఆ రోజు మధ్యాహ్నం 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల మధ్య అత్యంత శుభ గడియలున్నట్లు తెలిపారు. వారణాసికి చెందిన సంగ్వేద విద్యాలయ ఆచార్యుడు, జ్యోతిషుడు ఆచార్య గణేశ్వర్ శాస్త్రి ద్రవిడ్ ఈ ముహూర్తం వివరాలను వెల్లడించారు. మేష లగ్నంలో అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి 12.45 గంటల మధ్య ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనున్నట్లు సంబంధిత వర్గాలు ఇదివరకే వెల్లడించాయి.

రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్యలోని హోటల్ గదుల రేట్లు భారీగా పెరిగిపోయాయి. కొన్నిచోట్ల రేట్లు రూ.లక్షకు చేరాయి. వారణాసిలోనూ ఇదే పరిస్థితి నెలకొందని టూర్ ఆపరేటర్లు చెబుతున్నారు. మార్చి తర్వాతే కొత్త బుకింగ్స్ సాధ్యమవుతాయని అంటున్నారు. మరోవైపు భద్రతా కారణాలతో హోటల్ బుకింగులను అధికారులు రద్దు చేస్తున్నారు. అయోధ్యలో ప్రస్తుతం 30 వరకూ హోటళ్లున్నాయి. అందులో రెండు మూడే 4 స్టార్ హోటళ్లు. మిగిలినవన్నీ 2, 3 స్టార్ల హోటళ్లే.

శంఖనాద బృందానికి ఆహ్వానం

అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కావాలని మహారాష్ట్రలోని పుణెకు చెందిన కేశవ్ శంఖనాద బృందానికి ఆహ్వానం అందింది. ఈ బృందానికి నేతృత్వం వహించే నితిన్ మహాజన్‌కు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఆహ్వాన పత్రిక పంపించారు. ఈ బృందానికి చెందిన 111 మంది అయోధ్యకు వెళ్లి అక్కడ శంఖనాదం చేయనున్నారు.

నేపాల్ నుంచి శ్రీరాముడికి కానుకలు

కాఠ్‌మాండూ: అయోధ్యలోని శ్రీరామ మందిర ప్రారంభోత్సవానికి నేపాల్ నుంచి కానుకలు అందనున్నాయి. నగలు, పట్టు వస్త్రాలు, స్వీట్లతో కూడిన పలు వస్తువులను శ్రీరాముడికి సమర్పించనున్నారు. ఇందుకోసం జనక్‌పుర్‌ధామ్–అయోధ్యధామ్ యాత్రను చేపట్టనున్నారు. జనవరి 12న ఈ యాత్ర ప్రారంభమై 20న కానుకలను శ్రీరామ జన్మభూమి రామ మందిర ట్రస్టుకు అందించడంతో ముగుస్తుంది. గతంలో నేపాల్‌లోని కలిగంధకి నదీ తీరంలో లభించే సాలగ్రామ శిలలను సేకరించి శ్రీరాముడి విగ్రహాన్ని నిర్మించడానికి అయోధ్యకు పంపారు.

# గాదిరాజు ప్యాలెస్ లో టాయిలెట్ మరియు శానిటేషన్ ఎక్స్ పో




విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు ప్రజారోగ్యం, పారిశుధ్యం మెరుగుదల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించిన క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్‌లో భాగంగా జివిఎంసి, CREDAI వైజాగ్‌తో కలిసి 23, 24 మరియు 25 తేదీల్లో "టాయిలెట్ మరియు శానిటేషన్ ఎక్స్ పో" ని నగరంలో గల గాదిరాజు ప్యాలస్ లో నిర్వహిస్తోంది. ఆదివారం జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి.ఎస్.రావు, జివిఎంసి చీఫ్ ఇంజనీర్ రవికృష్ణంరాజు ఎక్స్ పోను సందర్శించారు. ఈ ఎక్స్ పో లో ఆవిష్కరణలు, పబ్లిక్ టాయిలెట్ డిజైన్‌లు మరియు ప్రజారోగ్యం, భద్రత మరియు పరిశుభ్రతను ప్రోత్సహించే ఉత్పత్తులను ప్రదర్శించారు. ముంబై, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్ మరియు విజయనగరం నుండి డిజైనర్లు మరియు ఆవిష్కర్తలు ఎక్స్ పోలో తమ పనితనాన్ని ప్రదర్శించారు. ముంబైలోని మ్యాడ్(ఇ), హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్, వాట్సాన్, రోసారి, నేచర్సాని, అర్బన్ లూ ఫౌండేషన్ మరియు ఆయుష ప్యాడ్స్ వంటి విజయవంతమైన ఇన్నోవేటర్‌లు ఎక్స్ పోలో పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌ను నగర నాయకులు, డెవలపర్‌లు, కన్సల్టెంట్‌లు మరియు ప్రజారోగ్యం మరియు పారిశుధ్య రంగ ఔత్సాహికులు ఎంతో అభినందిస్తున్నారని అదనపు కమీషనర్, చీఫ్ ఇంజనీర్ తెలిపారు. ఈ ఎక్స్ పోలో జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఎకో–వైజాగ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను తన ఇంటరాక్షన్ సెషన్ లో అందజేయనున్నారు. ఎకో–వైజాగ్ యొక్క 5 ముఖ్య అంశాలను, "అడాప్ట్ ఎ పార్క్" అంకురార్పణ, టెర్రస్ గార్డెనింగ్ మరియు హోం కంపోస్టింగ్, జివిఎంసి ద్వారా పునర్నిర్మించిన పార్కులు, పోరుగు పార్కుల కోసం డిజైన్లు మరియు వ్యయ అంచనాలు మరియు ఇకో–వైజాగ్ ప్రణాళికలతో సహా వివిధ అంశాలను కమీషనర్ వివరిస్తారని అదనపు కమీషనర్ తెలిపారు.




# కోవిడ్–19 నేర్పిన కార్పోరేట్ పాఠాలపై గ్రంధం

సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్)** : కోవిడ్–19 మహమ్మారి నేపద్యంలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలలో వచ్చిన మార్పులు, సంక్షోభం నేర్పిన పాఠాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తరణ్ దొల్లా రచించిన గ్రంధాన్ని ఆదివారం తేది: 24-12-2023న జరిగిన కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంధ రచయిత డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ కోవిడ్–19 నేపద్యంలో ప్రపంచ దేశాలలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు కలిసి పనిచేసిన విధానం, ఫలితాలు, వైద్య ఆరోగ్య సధుపాయాలు, రవాణా, కమ్యూనికేషన్ రంగాలు ఏ విధంగా ప్రభావితం అయింది వివరిస్తూ భవిష్యత్తులో వ్యూహాత్మకంగా ఎలా వ్యవహరించాలో సూచించినట్లు తెలిపారు. కాగా ఈ గ్రంధాన్ని ప్రఖ్యాత ప్రచురణ సంస్థ స్ప్రింగర్ నేచర్ ప్రచురించింది. గీతం సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ డి.ముకుంద్ తదితరులు గ్రంధావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని రచయితను అభినందించారు.

# నాగవంశం వన సమారాధన



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : నాగవంశ సంక్షేమ సేవా సంఘం, చిట్టివలస, తగరపువలస ఆధ్వర్యంలో ఆదివారం భీమిలి మండలం, దాకమర్రి పంచాయతీ, గెద్ద పేట వద్ద గల శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం మామిడి తోటలో వన సమారాధన ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శి యెర్రింటి వెంకటరావు, లచ్చుబుగత గణపతి రావు అధ్యక్షతన జరిగిన ఈ సభ లో రాష్ట్ర నాగవంశ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షులు బొడ్డు అప్పలనాయుడు, జనరల్ సెక్రటరీ, ఆచార్య రాంబుక్త కన్నారావు, కె.రామానాయుడు, కె. ముత్యాలరావు, 10వ కార్పోరేటర్ మద్దిల రామలక్ష్మి చంద్రశేఖర్, విజయనగరం నుండి కాళ్ళ గౌరీశంకర్, గాడు అప్పారావు, అవునాపు విజయ్, కార్పొరేటర్ తవిటి నాయుడు, సుంకరి సత్యారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగవంశం సంఘ అభివృద్ధి గురించి, బి. సి.'డి ' నుండి బి. సి.'ఏ ' మార్చుటకోసం పాటు పడతామని చెప్పారు..అనంతరం పిల్లలకు, మహిళలు ఆటలపోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ముఖ్య అతిధుల మీదుగా బహుమతులుఅందజేశారు.

ఈ కార్యక్రమం లో కోశాధికారి వై.అప్పారావు, ఉపాధ్యక్షులు నల్లి రవి కిరణ్, నామాల తిరుపతి రావు, గౌరవ అధ్యక్షులు చిలక నరసింగరావు, వై. సత్యనారాయణ, ఎల్. శ్రీనివాసరావు, ఎల్. ఉదయ భాస్కర్, వై. కనకరాజు తదితరులు పాల్గొన్నారు. . సంఘ సభ్యులు ముఖ్య అతిధులను కండువాలతో సన్మానించారు.

# జిల్లాలో ఒక్క కేసూ నమోదు కాలేదు

శ్రీకాకుళం : ఆందోళనకు గురి చేస్తున్న కోవిడ్ కొత్త వేరియంట్ జెఎన్–1పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. గత అనుభవనాలను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కొత్త వేరియంట్ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా మెలగాలని హెచ్చరించారు. అయితే జిల్లాలో ఇంత వరకు కొత్తగా కోవిడ్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. ఆమె కొత్త వేరియంట్‌ను ఎదుర్కోవడానికి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సర్వం సన్నద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో పిహెచ్‌సి, యుపిహెచ్‌సి, ఏరియా ఆస్పత్రుల సిబ్బందని అప్రమత్తం చేశామని చెప్పారు. ఎప్పటిలాగే ప్రజలు భౌతిక దూ రాన్ని పాటించి మాస్కులను దరించాలన్నారు. దేశంలో కోవిడ్ కేసులు నమోదు అవుతున్న సందర్భంగా తీసుకో వాల్సిన జాగ్రత్తలు, జిల్లాలో ఎదుర్కొనే పరిస్థితులపై ముఖాముఖిలో భాగంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. కోవిడ్ కొత్త వేరియంట్‌పై ఎంత మేరకు అప్రమత్తంగా ఉన్నారు?నిరంతర పర్యవేక్షణ ఉంది. కోవిడ్ కొత్త వేరియంట్ జెఎన్–1 జాడ జిల్లాలో ఇంతవరకు రాలేదు. రోజూ రిమ్స్‌లో కోవిడ్ ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు చేస్తున్నాం. పాజిటివ్ కేసులు ఇంత వరకు నమోదు కాలేదు. క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేశాం. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుంచి కొత్త వేరియంట్‌పై పలు సూచనలు వచ్చాయి. వాటికి అనుగుణంగా అప్రమత్తంగానే ఉన్నాం. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సీజన్‌లో జ్వరాలు, జలుబు ఎక్కువ మందిలో వస్తుంటాయి. అంత మాత్రాన భయ పడాల్సిన పనిలేదు. పరీక్షలు చేయించుకుంటే తగిన మందులు తీసుకునేందుకు వీలుంటుంది. ప్రయివేటు ఆస్పత్రుల్లో వచ్చిన వారికీ పరీక్షలు చేయించుకునేలా ఆదేశాలు జారీ చేశాం. పరీక్షల కిట్లు ఎంతమేరకు అందుబాటులో ఉన్నాయి? జిల్లాలో కోవిడ్ పరీక్షలకు అవసరమైన ఆర్‌టిపిఆర్ కిట్లు అం దుబాటులో ఉన్నాయి. జిల్లాలోనూ, నగరంలో అన్ని పిహెచ్‌సి, యుపి హెచ్‌సి, ఏరియా ఆస్పత్రులకు అందుబాటులో ఉన్న రాపిడ్ కిట్లు, ఆర్‌టిపిసిఆర్ కిట్లు, శానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేశాం. మూడు రోజులు మించి జ్వరం ఉన్న వారికి రాపిడ్ పరీక్షలు చేయమని సూచించాం. అందులో పాజిటివ్ అని నిర్ధారణ అయితే వారికి ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు చేస్తారు. అందులోనూ పాజిటివ్ అని తేలితే నమూనాలను (శాంపిల్) వేరియంట్ పరీక్షల కోసం పూనే పంపిస్తారు.ప్రయివేటు ఆస్పత్రుల్లో పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారు? జిల్లాలోని ప్రయివేటు ఆస్పత్రు ల్లోను, రిమ్స్‌లోను కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రధానంగా కోవిడ్ విస్తరణ ఉన్న ప్రాంతాల్లోను, విదేశాల నుంచి వచ్చిన వారికి నిరం తర పర్యవేక్షణ చేస్తున్నాం. జిల్లాలో వైద్యాధికారులు, సిబ్బంది, ఎఎన్ఎంలు అంతా సిద్ధం చేశాం .ఆరోగ్యశ్రీ కొత్తకార్డులు జారీ ఎంత మేరకు వచ్చింది? జిల్లాలో 7,90,923 ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నాయి.

# మిమ్మల్నే గెలిపించుకుంటాం...

- ఆయా వార్డుల్లో ఎమ్మెల్యే వాసుపల్లికి ఘన స్వాగతం
- **రూ. 35 వేలుతో పాటు, క్రిస్మస్ వేడుకలకు రూ.10,000 విరాళం.( 45,000/-)**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : క్రిస్మస్ తాత వచ్చి.. దక్షిణంలో పండుగ తెచ్చారంటూ అక్కడి యువత, మహిళలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కి ఘన స్వాగతం పలికారు. క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన వారితోపాటు, ప్రజా దర్బార్ లో వచ్చిన పేదలకు అండగా సోమవారం ప్రతి ఇంటికి వెళ్లి రూ. 5000 చొప్పున 5 మందికి బాధితులకు, క్రిస్మస్ వేడుకలకు 10వేలు, చనిపోయిన కుటుంబానికి రూ. 10వేలు చొప్పున మొత్తం రూ 45 వేలు అందజేసి అండగా నిలిచారు.

38వవార్డు కుర్పాంమార్కెట్, చిన్నమ్మవారి వీది, ఎస్సీ మాల కులం కి చెందిన పినపల్లి బంగారయ్య (71), 37వవార్డ్‌లి%శ్రీ% కుంచమాంబ గుడి రెల్లివీధి ఎస్సీ మాల కులం చెందిన దేవారా శ్రీను( 51), 31వ వార్డ్ లో డాబ్బాగార్డెన్స్ రంగా స్ట్రీట్ రెడ్డీ కులం కి చెందిన వేంపడం అప్పారావు(65), 31వ వార్డు గొల్లపాలెం విశ్వబ్రాహ్మణ్ కులానికి చెందిన దందిలా రాజు(48), 27వవార్డ్ పలికాలవారి వీధి శెట్టిబలిజ కులం కోసం చెందిన మైనం అప్పారావు ( 56) లకు మెడికల్ ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి 5000 చొప్పున 35 వేల రూపాయలను అందజేశారు. అలాగే 30వార్డ్ కేజీహెచ్ వార్డ్ బాయ్ కోలనీ ఎస్సీ కులం కి చెందినవారికి క్రిస్టమస్ కొరకు ఆర్థిక సహాయం రూ. 10వేలు అందజేశారు. అలాగే అప్పుఘర్ లో నివసించే వాడబలిజ కులం కి చెందిన గుర్రాల శేఖర్ (44) చనిపోగా , పెద్దకర్మ నిమిత్తం ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ మేరకు ఆ అవార్డుల్లో వైసిపి వార్డు నాయకులతో పాటు, ప్రజలు యువత పెద్ద ఎత్తున వాసుపల్లి గణేష్ కుమార్ తమ ఎమ్మెల్యే నే 2024 లో మళ్ళీ గెలిపించుకుంటామంటూ పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజపేయి గారి జయంతి సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా విశాఖపట్నం జిల్లా కార్యదర్శి రోహిత్ కల్కి గారి ఆధ్వర్యంలో 20వ వార్డు పెదవాల్తేరు చిన్న పోలమాంబ అమ్మవారి ఆలయం దగ్గర నూతనంగా భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు శ్రీ జీవీఎల్ నరసింహారావు గారు, బిజెపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీందర్ రెడ్డి గారు, రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ గారు, పార్వతీపురం జిల్లా ఇంచార్జ్ ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి గారు, శ్రీకాకుళం జిల్లా ఇంచార్జ్ ఎన్ విజయనంద రెడ్డి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుహాసిని ఆనంద్ గారు, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ మురళీమోహన్ రాజుగారు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ధోని నాగరాజు గారు, యువ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వంశీ గారు, బిజెపి 20వ వార్డు అధ్యక్షులు పి అనిల్ రెడ్డి గారు, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మిద్దె తోట- పచ్చదనానికి ప్రతీక, ఆరోగ్యకరం, ఆర్ధిక లాభం

– జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : విశాఖ నగరాన్ని ఎకో–వైజాగ్ గా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఎకో–గ్రీన్ కార్యక్రమాలలో భాగంగా టెర్రస్ గార్డెన్ అభివృద్ధి నేపథ్యంలో నగరంలో ప్రతి ఇంటిపై, బహుళ అంతస్తుల భవనాలపై మిద్దే తోటలు ఎర్పరచుకోవాలనే అవగాహనను కల్పించడంలో సిటి టెర్రస్ గార్డెన్ (సిటిజి) బృంద సభ్యుల కృషిని జివిఎంసి కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ఆదివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా అభినందించారు. నగరంలో టెర్రస్ గార్డెన్స్ అభివృద్ధికి సంబంధించి కమీషనర్ ఇటీవల నిర్వహించిన సమావేశానికి స్పందిస్తూ సిటిజి గ్రూప్ సభ్యులు జివిఎంసి అధికారులతో కలసి జోన్–2, వార్డు–8 యెండాడ, రాజీవ్ నగర్ కాలనీలో టెర్రస్ గార్డెనింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి 100 మందికి పైగా ఇళ్లను సందర్శించి టెర్రస్ గార్డెనింగ్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం ఒక శుభ పరిణామమన్నారు. టెర్రస్ గార్డెనింగ్ అనేక ప్రయోజనాలను అందజేస్తుందని, కాలుష్య నియంత్రణ, మెరుగైన గాలి నాణ్యత, వాతావరణ ప్రభావాన్ని తగ్గించడం, ఖర్చు ఆదా, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం మరియు పచ్చదనం పెంపొందించడంపై వివరించారన్నారు. సిటిజి గ్రూపు సభ్యులు నివాసితులకు వివరించి వివిధ రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిపై టెర్రస్ గార్డెనింగ్‌ను ఏర్పాటు చేసుకోవడం వలన కూరగాయలు, పండ్లు, పూలు కొనుగోలు చేయవలసిన అవసరం లేకుండా ఖర్చును ఆదా చేసుకోవచ్చని మరియు ఆరోగ్యానికి మేలు చేసే సేంద్రియ ఉత్పత్తులను పండించుకోవచ్చన్నారు. ప్రతి ఇంటిలో ఇంటి తడి వ్యర్థాల నుండి ఎరువును తయారు చేసుకొని మొక్కలకు ఉపయోగించుకోవచ్చన్నారు.



ఈ నగరంలో 50% గ్రీన్ కవర్‌ను సాధించడం ద్వారా పచ్చదనం మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని పెంపొందించే సామర్థ్యాన్ని నగరం కలిగి ఉంటుదన్నారు. ఇటువంటి ప్రయత్నాలు వలన కాలుష్యం గణనీయంగా తగ్గడమే కాకుండా నిర్వాసితులకు మెరుగైన, ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదం చేస్తాయని, టెర్రస్ గార్డెనింగ్ ప్రారంభించడానికి ఇతరులను ప్రోత్సహించాలనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు సిటిజి సభ్యులను కమీషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో 2వ జోనల్ కమీషనర్ కె.కనకమహాలక్ష్మి, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి.పాపునాయుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.లక్ష్మి, 8వ వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావు, SRU (UNDP) కోఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి, ఎపిడి గంగాధర్ మరియు సిటిజి గ్రూప్ కో–ఆర్డినేటర్ ఐశ్వర్య మరియు ఇతర సిటిజి సభ్యులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం రక్షణ చట్టాలు

## జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్

శ్రీకాకుళం : వినియోగదారులు తమ హక్కుల గురించి పూర్తిగా తెలుసుకోవాలని సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ పేర్కొన్నారు. బాపూజీ కళామందిర్‌లో కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లయస్, ఫెడరేషన్ అఫ్ కన్స్యూమర్ ఆర్గనైజషన్ సంయుక్తంగా ఆదివారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఆన్‌లైన్ శకం నడుస్తోందని అన్నారు. వినియోగదారులు నష్టపోకుండా ఉండేందుకు, మోసపూరిత వ్యాపారస్తులకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో వినియోగదారుల చట్టం అమల్లోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. వినియోగదారులు తమ కొనుగోలు చేసిన వస్తువుపై పూర్తి అవగాహన కలిగినప్పుడు, కొనుగోలు చేసిన వస్తువు నిర్ధేశించిన ప్రమాణాల్లో ఏమైనా లోపం ఉంటే వారికి ప్రశ్నించే హక్కు ఈ చట్టం ద్వారా ఏర్పడిందని అన్నారు. తద్వారా వినియోగదారులు లబ్ధి పొందగలుగుతారని తెలిపారు. పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్‌లు ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. వినియోగదారుల క్లబ్‌లను ఏర్పాటు చేసిన




మాస్టర్ ట్రైనర్ వెంకటాచలం రచించిన పోస్టర్‌ను విడుదల చేశారు. జిల్లా సరఫరాల అధికారి డి.వెంకటరమణ మాట్లాడుతూ వినియోగదారుల కేసులు సమర్థవంతంగా పరిష్కరించుకోవాలంటే ఈ చట్టంపై వినియోగదారులకు సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా తునికలు కొలతల శాఖ అధికారి శంకర విశ్వేశ్వరరావు వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డిఇఒ వెంకటేశ్వరరావు, సహాయ ఆహార భద్రతాధికారి రత్నం, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నక్కా యుగంధర్ పాల్గొన్నారు.

విజయభాను సంపాదకీయం

## సుపరిపాలనతోనే వికసిత్ భారత్

భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి గారు నా మార్గదర్శకులు. డిసెంబర్ 25న అటల్జీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటున్నప్పుడు ఆయన సుపరిపాలనకు ఎంత కీలక ప్రాధాన్యత ఇచ్చేవారో నా జ్ఞాపకాల్లో మెదలుతుంది. అదే సమయంలో ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర భాయి మోదీ ఈ సుపరిపాలన ప్రాధాన్యతను మరెంతో ముందుకు తీసుకువెళుతున్న తీరు కూడా గుర్తుకు వస్తుంది.

గత పదేళ్లలో దేశ అభివృద్ధి చిత్రపటం ఎంతో మారిపోయింది. ఎన్నడూ లేనంతగా పరిపాలనకు అరుదైన ప్రాతినిధ్యం లభించింది. అప్పటికీ ఇప్పటికీ సందర్భం కూడా అనూహ్యంగా మారిపోయింది. 2023 డిసెంబర్ 11న ప్రధాని మోదీ 'వికసిత్ భారత సంకల్ప యాత్ర'ను ప్రారంభించారు. 2047నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తవుతున్న దృష్ట్యా ఆనాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే నిబద్ధతను మోదీ ప్రభుత్వం ఏర్పర్చుకున్నది. అందువల్ల ప్రస్తుత సమయం భారత చరిత్రాత్మక ప్రయాణంలో ఒక నిర్ణాయక ఘట్టం. ఇది 75 సంవత్సరాల పాటు జరిగిన నిరంతర శ్రమ పునాదిపై ఏర్పర్చుకున్న కృషి, అంకిత భావం. అంతేకాదు, గత పదేళ్ల కాలంలో పట్టుదలతో సమకూర్చుకున్న సామర్థ్యం, నవనవోన్మేషంగా చిగురించిన విశ్వాసం.

ఇవాళ మనది గొప్ప కలలు కంటున్న దేశం. 1.4 బిలియన్ స్వప్నాల దేశం. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను ఆకాంక్షిస్తున్న దేశం. అత్యంత అధునాతన మౌలిక సదుపాయాలు, పౌరులకు అత్యధిక నాణ్యత గల విద్య, ఆరోగ్య సంరక్షణ, సౌకర్యాలకు సమాన అందుబాటును కోరుకుంటున్న దేశం. జీవనోపాధి అవకాశాలు పెరగాలని, యువకులు, మహిళలకు ఆదాయ కల్పనా కార్యక్రమాలు విస్తరించాలని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా సంపద, ఉపాధి కల్పన పెంచేందుకు పారిశ్రామికవేత్తలకు, మదుపరులకు అధిక అవకాశాలు ఏర్పడాలని ఆశిస్తున్న దేశం. తన ప్రగతిలోనూ, అభివృద్ధి ప్రయాణంలోనూ, ఎవర్నీ విస్మరించకుండా అందర్నీ భాగస్వాములను చేసుకోవాలనే అభీష్టంతో మన దేశం ఉవ్విళ్లూరుతోంది. గత కొద్ది సంవత్సరాలుగా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ప్రభుత్వం తన ప్రజల అపారమైన సామర్థ్యంపై అసాధారణ విశ్వాసాన్ని ఏర్పర్చుకుంది. ప్రజల భాగస్వామ్యం ఉన్నందువల్లే ఆయన ప్రారంభించిన అనేక కార్యక్రమాలు ఎంతో విజయవంతమయ్యాయి. స్వచ్ఛత లేదా శుభ్రతను ఒక ప్రజా ఉద్యమంగా భావించే ప్రభుత్వం మనది. కార్యక్రమాల అమలులో 'జన భాగీదారీ' లేదా ప్రజల భాగస్వామ్యం కీలకపాత్ర పోషిస్తుంది. తమ జీవితాలను మెరుగైన విధంగా మార్చుకునేందుకు అవసరమైన సమాచారం, పరిజ్ఞానం పొందే సాధికారత పెరగడంతో ప్రజలే ఇవాళ దేశంలో మార్పుకు దోహదకారులవుతున్నారు.

ప్రజలను కేంద్రంగా భావించి రూపొందించుకున్న అభివృద్ధి నమూనాలో సుశాసనం, లేదా సుపరిపాలన అనేది సామాజిక పరివర్తనకు తోడ్పడే అత్యంత ఆశాజనకమైన మార్గం. స్వరాజ్యను సురాజ్యంగా అంటే మనం సాధించిన స్వాతంత్ర్యాన్ని సత్పరిపాలనతో కూడిన రాజ్యంగా మార్చేందుకు ఇది దోహదం చేస్తుంది. ప్రధానమంత్రి ఈ పరివర్తన యాత్రకు సారథ్యం వహించి నిలకడగా, పట్టుదలతో దేశాన్ని ముందుకు నడిపించారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' (అందరికీ అండగా నిలిచి, అందరి ప్రగతిని సాధిస్తూ, అందరి విశ్వాసాన్ని సాధించడం) అనే తన అసమానమైన శైలిలో ఆయన అందరి భాగస్వామ్యంతో కూడిన అభివృద్ధి రూపురేఖల్ని వ్యక్తీకరించారు. దీనికి 'సబ్ కా ప్రయాస్' (అందరి కృషితో) జోడించి ప్రజల బాధ్యత, తోడ్పాటు కూడా అవసరమనే భావాన్ని ఆయన వెల్లడించారు.

దేశంలో ఉన్నతాధికారులకోసం సివిల్ సర్వీస్‌ను మలిచి ఒక ప్రజా కేంద్రిత సుపరిపాలనకు సర్దార్ పటేల్ పునాది వేసిన తీరు ఆయన దూరదృష్టికి నిదర్శనం. 'మీ పూర్వ అధికారులు సామాన్య ప్రజలకు దూరంగా ఉండే సంప్రదాయాలను అవలంబించారు. సామాన్యులను స్వజనులుగా భావించడం మీ విద్యుక్త ధర్మం' అని సర్దార్ పటేల్ 1947లో ఐఏఎస్ అధికారులకు సలహా ఇచ్చారు. ప్రధాని మోదీ కూడా ప్రజలను తన పాలనలో కేంద్రంగా మార్చి సుపరిపాలన పరిభాషను, వ్యాకరణాన్నే మార్చారు. 'సంస్కరించు, పనితీరు ప్రదర్శించు, పరివర్తనం చేయి' అని అందుకే ఆయన అన్నారు. ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ (డీబీటీ) ద్వారా టెక్నాలజీని అణగారిన ప్రజల వద్దకు సమర్థంగా చేరుకునేలా చేసి, అవినీతి, వ్యయాన్ని తగ్గించడం ఇందుకు ఒక ఉదాహరణ.

2023 డిసెంబర్ 21న 'ఫైనాన్షియల్ టైమ్స్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధానమంత్రి మన దేశం సమున్నత స్థాయికి ఎదిగే దశలో ఉన్నదని చెప్పారు. వివిధ రంగాల్లో దేశం వేగంగా సాధిస్తున్న చెప్పుకోదగిన అభివృద్ధి ఈ స్థాయికి చేరుకునే శక్తిని మనకు సమకూర్చింది. పేదరికాన్ని నిర్మూలించడం నుంచి మహమ్మారిని ఎదుర్కోవడం వరకు, అక్షరాస్యతకు బలమైన పునాది ఏర్పర్చుకోవాలనే జాతీయ లక్ష్యం నుంచి ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలను ఏర్పర్చుకోవడం వరకు, విస్తృతంగా ఆర్థిక భాగస్వామ్యం కల్పించే కార్యక్రమం నుంచి ప్రభావశీలమైన ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయడం వరకు, అధునాతన రైలు, విమానయాన రంగాలను క్రమక్రమంగా విస్తరించడం నుంచి అత్యద్భుతమైన అంతరిక్ష కార్యక్రమాలను చేపట్టడం వరకు, టెక్నాలజీ, ఔషధ రంగాల్లో కనీవినీ ఎరుగని పురోగతి సాధించడం నుంచి క్రీడల్లో ప్రతిభను ప్రోత్సహించడం వరకు సాధిస్తున్న ఎన్నో విజయాలు నిజంగా అచ్చెరువు కలిగించేవి. ఈ సుదీర్ఘమైన విజయాల జాబితా మన దేశం ఒక వేగవంతమైన, సానుకూలమైన అభివృద్ధి పథంలో ఉన్నత దశలో ఉన్నామనే విశ్వాసాన్ని మనలో కలిగించడానికి దోహదం చేస్తుంది.

మన ముందున్న మార్గం నిస్సందేహంగా సవాలుతో కూడుకున్నదే. ఈ మార్గంలో తడబాటులేకుండా జాగ్రత్త వహించవలిసి ఉంటుంది. మరింత శ్రద్ధ తీసుకోవాల్సిన అంశాలపై దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుంది. మధ్యే మార్గంలో దిద్దుబాటు అవసరమైన కొన్నివ్యూహాలను, మరింత మెరుగ్గా తీర్చిదిద్దాల్సిన విధానాలను గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిపాలనా వ్యవస్థలను పునఃపరిశీలించి, వాటిని మరింత సమర్థంగా, మరింత ప్రభావితంగా చేయడానికి వాటిని క్రమబద్ధీకరించాల్సి ఉంటుంది.

## డబ్ల్యూఎఫ్ఐపై వేటు ఆలస్యమైంది కానీ: శరద్ పవార్ వ్యాఖ్యలు



పుణె: కొత్తగా ఎన్నికైన భారత రెజ్లింగ్ సమాఖ్య పై సస్పెన్షన్ విధిస్తూ కేంద్ర క్రీడా శాఖ తీసుకున్న నిర్ణయాన్ని ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ స్వాగతించారు. ఈ నిర్ణయాన్ని క్రీడాశాఖ కాస్త ముందుగా తీసుకొని ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. డబ్ల్యూఎఫ్ఐ నియమావళికి విరుద్ధంగా ఈ నెల 28 నుంచి అండర్-15, 20 జాతీయ ఛాంపియన్‌షిప్స్ నిర్వహిస్తామని ప్రకటించడం, పాత కార్యవర్గం (పరోక్షంగా బ్రిజ్‌భూషణ్) నియంత్రణలోనే ఇంకా సమాఖ్య ఉండటం లాంటి కారణాలతో క్రీడా శాఖ కొత్త పాలక వర్గంపై కొరడా ఝుళిపించింది. దీనిపై పవార్ స్పందిస్తూ.. 'మహిళా రెజ్లర్ల పట్ల అభ్యంతరకర ప్రవర్తన విషయంలో ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం ఇంకా ముందుగానే తీసుకొని ఉండాల్సింది. ఈ నిర్ణయం ఆలస్యం అయినప్పటికీ.. ప్రస్తుత చర్యను స్వాగతిస్తున్నాను' అని వెల్లడించారు. లైంగిక వేధింపుల ఆరోపణలతో మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్ కు వ్యతిరేకంగా సాక్షి మలిక్, బజ్‌రంగ్ పునియా, వినేశ్ ఫొగాట్ తదితర రెజ్లర్లు పోరాటం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా జరిగిన ఎన్నికల్లో అతడి సన్నిహితుడు గెలుపొందడం వారిని కలచివేసింది. దాంతో కొందరు రెజ్లర్లు ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు, మరికొందరు అవార్డులు తిరిగి ఇచ్చివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే క్రీడామంత్రిత్వ శాఖ డబ్ల్యూఎఫ్ఐ కొత్త పాలకమండలిపై వేటు వేసింది.

దీనిపై సాక్షి మలిక్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది మంచి అడుగు అని పేర్కొన్నారు. మరోపక్క ఈ పరిణామాల నేపథ్యంలో డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ఇస్తున్నట్లు, ఆటతో బంధాన్ని తెంచుకుంటున్నట్లు చెప్పాడు. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశం తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశాడు.

## రాష్ట్రంలో పెరిగిన చలి తీవ్రత..

హైదరాబాద్ : రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగింది. రోజురోజుకీ పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. గత రెండు రోజుల క్రితంతో పోలిస్తే ఆదివారం రాత్రి ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పది డిగ్రీల దిగువకు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆసిఫాబాద్‌లో 8, గిన్నెదరిలో 8, బేలలో 9.1, బజార్‌హత్నూర్‌లో 9.3, నిర్మల్‌లో 9.5, డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. జంట నగరాల్లో అత్యల్పంగా 15 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో మూడు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో మూడు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీచేశారు. ఉత్తర, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉందని చెప్పారు. చలికి తోడుగా భారీ పొగ మంచు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

30 విమానాల దారి మళ్లింపు ..

పొగమంచుతో ముఖ్యంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులే కాకుండా విమాన రాకపోకలకూ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తాజాగా హైదరాబాద్ వాతావరణం దృష్ట్యా శంషాబాద్‌లోని పొగమంచు కారణంగా, ఎయిర్‌పోర్టుకు రావాల్సిన 30 విమానాలను అధికారులు దారి మళ్లించారు.

నగర శివారులో మంచు దుప్పటి ..

రాష్ట్రంలో గత మూడు నాలుగు రోజులుగా పలు జిల్లాల్లో చలి తీవ్రత పెరిగింది. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మంచు దుప్పటిలా కమ్మేస్తుంది. విపరీతంగా పడుతున్న మంచు వల్ల రహదారులన్నీ మంచుతో కమ్మేస్తున్నాయి. చలి తీవ్రత బాగా పెరగడంతో వృద్ధులు, చిన్నారులు ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. రోడ్లన్నీ పొగతో కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో పొగమంచు దట్టంగా ఏర్పడుతోంది. ఇంకా కొన్ని రోజులు చలి తీవ్రత ఇలాగే ఉండవచ్చుని.. వృద్ధులు, చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

చలిలో బయట తిరగకూడదని చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు దట్టంగా ఉన్న ఉన్ని దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో వృద్ధులు గుండెపోటుకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## మా పార్టీలో అంతా బాగానే ఉంది.. విభేదాలు లేవు: నితీశ్‌కుమార్



పట్నా: జేడీయూలో విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ఊహాగానాలను ఆ పార్టీ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కొట్టిపారేశారు. తమ పార్టీలో అంతా బాగానే ఉందని చెప్పారు. జేడీయూ నేతలందరం ఐక్యంగానే ఉంటున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేసేందుకు తమ పార్టీ శ్రేణులన్నీ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నితీశ్ కుమార్.. మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. గత వారంలో ఇండియా కూటమి సమావేశంలో జరిగిన చర్చలపై అసంతృప్తిగా ఉన్నట్లు వచ్చిన వార్తల్ని నితీశ్ ఖండించారు. తనకు ఎలాంటి కోరిక లేదని మొదటి నుంచి చెబుతూనే ఉన్నానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు సాధ్యమైనన్ని ఎక్కువ పార్టీలను ఏక తాటిపైకి తీసుకురావాలనేదే తన ఏకైక కోరిక అని, ఆ దిశగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు త్వరలోనే పూర్తవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా జేడీయూలో అంతర్గత విభేదాలు ఉన్నాయంటూ ఒక వర్గం మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. 'మా పార్టీలో అంతా ఐక్యంగా ఉన్నాం. అంతా సజావుగానే ఉంది. మా గురించి బీజేపీ నేతలు చెప్పే మాటలను నేను పట్టించుకోను. వాళ్లు ఏదైనా అనుకోవచ్చు. దానికి విలువ లేదు. మా దృష్టంతా రాష్ట్ర సమగ్రాభివృద్ధిపైనే ఉంది. బీహార్‌ను అభివృద్ధి చేసేందుకు అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. బీహార్ యువతకు 10 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించాం. ఆ లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుంటామని స్పష్టంగా చెబుతున్నా. మహా కూటమి ప్రభుత్వం ద్వారా ఇప్పటికే దాదాపు ఐదు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం' అని నితీశ్ చెప్పారు.

కవి సమయం

## అమ్మ ఒడి కన్న బడి మిన్న

ప్రతి మనిషికి అమ్మే తొలి గురువు. అయితే మనం అమ్మ ఒడిలో కొన్ని విషయాలనే తెలుసుకోగలుగుతాం. అదే విద్య నేర్పించే బడిలో మరిన్ని విషయాలను తెలుసుకుంటాం. నేర్చుకుంటాం. బడిలో నేర్చుకునే విద్య మన భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. కాబట్టి అందరూ బడికి వెళ్ళాలి. అయితే ఇప్పటికీ మన దేశంలో బడికి వెళ్ళని, వెళ్ళలేని పిల్లలు చాలామంది వున్నారు. కేవలం మన పిల్లలే కాదు. బడికి వెళ్లకుండా వుండే పిల్లల తల్లితండ్రులకు నచ్చచెప్పి వారి పిల్లల్ని బడికి పంపించేలా చూడాలి. ప్రభుత్వం చేసిన చట్టాలు, ఇస్తున్న ప్రోత్సాహకాలు గురించి వివరించాలి. అలా చేయడం మన అందరి సామాజిక బాధ్యత. అందరూ ఈ దిశగా తమ వంతు కృషి చేస్తారని ఆశిస్తూ ఓ శతక పద్యాన్ని ఉదహరిస్తున్నాను.

'అమ్మ ఒడిని వదిలి అడుగిడ లోకాన
భవిత దారి కలదు బడిని చేర
అమ్మ ఒడిని మించు అందాల ఒడి బడి
కంటి నలుసుర పులికంటిమాట!'


...రచయిత
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

| పూర్ణిమ రా.తె.5.01 మృగశి రా. 10.08 వర్జ్యం లేదు | మంగళవారం 26-12 -2023 |
|---|---|

a **మేషం :** ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. b **వృషభం :** ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటు కుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. C **మిథునం :** ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమ దాయకం. d **కర్కాటకం :** ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. e **సింహం :** స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. f **కన్య :** స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదు ర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. g **తుల :** స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. h **వృశ్చికం :** కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. i **ధనుస్సు :** ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు.. j **మకరం :** ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సాను కూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. k **కుంభం :** గృహంలో నూతన వస్తువులను అమర్చు కోగలుగుతారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. L **మీనం :** ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు



సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతురస్రముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది,


పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకము లయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపొయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీపములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖు వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణ కైలాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు

సంకీర్తన

పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది. **నాలుగు దిక్కుల దేవుళ్ళు** గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది.

ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్ధ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు.

# రేమా బ్లెస్సింగ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



రాజాం (విజయభాను న్యూస్) : సంతకవిటి మండలం జి. ఎన్. పురం గ్రామం రేమా బ్లెస్సింగ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ బగాది ఇస్సాకు మాట్లాడుతూ క్రీస్తు యేసునకు కలిగిన మనస్సును అందరం కలిగి ఉండాలని, క్రీస్తు ప్రేమ ఎందరికో ఆదర్శం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గురుగుబెల్లి స్వామినాయుడు, గ్రామ సర్పంచ్ పప్పల ఈశ్వరరావు, పర్యావరణ మిత్ర అవార్డు గ్రహిత పూజారి హరిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో 60 మందికి వస్త్రాలు పంపిణి చేసారు, 200 మందికి భోజనాలు ఏర్పాటు చేసారు.

# ఘనంగా క్రిస్మస్



రాజాం(విజయభాను న్యూస్) : పట్టణంలో బొబ్బిలిరోడ్డులోని ఆర్సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ఈ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ప్రార్ధనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో జీసస్ సోదరులు పాల్గొన్నారు.

# నాన్నగారి సంకల్ప బలంతోనే ముందుకు వెళ్తున్నా

ఆయన ఆశయాల సాధన దిశగా ఈ నాలుగున్నరేళ్లుగా పనిచేస్తున్నా..

కీర్తి,శేషులు, కొట్టగుల్లి చిట్టినాయుడు గారి 12వ వర్ధంతి కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు...కొటగుల్లి చిట్టి నాయుడు గారి సంకల్ప బలమే తనను ముందుకు నడిపిస్తుందని ఆయన ఆశయాలు సాధించే దిశగా ఈ నాలుగున్నరేళ్లుగా తాను శాసనసభ్యులుగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కీ,శే,కొట్టగుల్లి చిట్టినాయుడు 12వ వర్ధంతి వేడుకలు పాడేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ

చిట్టి నాయుడు తమకు దూరమై 12, సంవత్సరాల పూర్తయిందని భగవంతుడు తమ కుటుంబానికి తీరని లోటును మిగిల్చారని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మీ అందరి దయ, ఆశీర్వాదం, మీరు చూపించిన ప్రేమతోనే మీ స్థాయిలో ఈ స్థాయికి రాగలగంఅని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇంతకాలం మమ్మల్ని ఆదరిస్తున్న మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఏజెన్సీలోనే మచ్చలేని నాయకుడిగా అందరినీ పేరు పెట్టి పిలిచే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్న చిట్టి నాయుడు గారని తెలియజేసేందుకు తాను ఎంతో గర్వపడుతున్నట్లు చెప్పారు. తండ్రి గారి బాటలోనే తాను నడుస్తున్నానని ఆమె చెప్పారు. ఆయన ఎక్కడ ఉన్నా ఆయన ఆశీర్వాదం మనందరి పైన ఉండాలని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పాడేరు



మోదకొండమ్మకు ఆయన ఎంతగా పూజించే నీలకంటేశ్వర స్వామిని కోరుకున్నట్లుగా చెప్పారు.చిట్టి నాయుడు గారి వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోచిట్టి నాయుడు గారి అభిమానులు, వైఎస్ఆర్సిపి శ్రేణులు, కుటుంబ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రాతో క్రీడాకారులకు ప్రోత్సాహం

ఆడుదాం ఆంధ్రా పోస్టర్ ఆవిష్కరణలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి..



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్..పాడేరు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంతో క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం లభించనుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు జరగనున్న ఆడుదాం ఆంధ్రా,పోటీల పోస్టర్ ను భాగ్యలక్ష్మి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ లోకల్ టాలెంట్ ను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా పోటీలకు శ్రీకారం చుట్టారని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇదివరకు ఎప్పుడూ చూడని విధంగా ఈ పోటీలు జరగనున్నాయని వెల్లడించారు. మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఈ పోటీలు ఉండనున్నాయని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,22,13,094 మంది ఆడుదాం ఆంధ్రాకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అందులో 69,78,283 మంది పురుషులు, 52, 34, 713 మంది మహిళలు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో ఉన్నారన్నారు.

ఈ పోటీల్లో భాగంగా క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ ఖోఖో, వాలీబాల్ వంటి క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నారని చెప్పారు. క్రికెట్ లో 14,33,113 మంది, బ్యాడ్మింటన్ లో 3,46,835 మంది, వాలీబాల్ కు 7,00,463 మంది, కబాడీకి 7,82, 817 మంది ఖోఖోకు 6,90,829 మంది రిజిస్టర్ అయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం ఉండాలని పిలుపునిచ్చారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

***యాత్ర లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు,బిజెపి మహిళ నాయకురాలు కురుసా పార్వతమ్మ...***




అల్లూరిజిల్లా.విజయభాను. న్యూస్.. పాడేరు..అరకు అసెంబ్లీ హుకుంపేట మండలం మత్యపురం పంచాయతీలో, కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి ప్రధానమంత్రి గ్రామ సటక్ యోజన, జల జీవన మిషన్ పథకం, ప్రధానమంత్రి ఉజ్వయోజన పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం. పీఎం కిసాన్ నిధి. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం. ఉచిత రేషన్ అంత్యోదయ అన్నపూర్ణ .ఐ సి డి ఎస్ .జాతీయ ప్రసూతి పథకం , అటల్ పెన్షన్, ఏకలవ్య మోడల్ పాఠశాలలు, గిరిజన ప్రాంతంలో జాతీయ రహదారులు. మెడికల్ కళాశాల.గిరిజన విశ్వవిద్యాలయం .విశ్వకర్మ యోజన వంటి పథకాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడమైనది ఈ పథకాలను ప్రజల వినియోగించాలని వినియోగించుకోవాలని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు చెప్పారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుములు గోపాల పాత్రుడు,జిల్లా కార్యదర్శి జాన్ని చిన్నతల్లి,సత్తిబాబు,సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయితీ సర్పంచ్, గ్రామస్థులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచి మార్గము నడిపించే వాడే క్రీస్తు,

క్రీస్తు ఆశీస్సులు ఉంటే హాయిగా ఉండగలం, టిడిపి డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



అల్లూరిజిల్లా.విజయభాను. న్యూస్..పాడేరు.. క్రిస్మస్ పండుగ సందర్భంగా పాడేరులో ఉన్న ఎలిసారావు పాస్టర్ గారి చర్చిలో క్రిస్మస్ పండుగ ఘనంగా జరిగింది ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చిన్నారుల ఆటపాటలతో క్రీస్తుని ఆరాధిస్తూ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగింది ఈ సందర్భంగా టిడిపి పార్టీ డివిజన్ నాయకులు పాండురంగ స్వామి మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ పాపుల రక్షకుడు ఏసుక్రీస్తు ప్రభువు అని సర్వ మానవాళికి నిజ దేవుడు ఏసుక్రీస్తు అని క్రీస్తుని నమ్మిన వారు నుంచి దూరమవుతున్నారని క్రీస్తు సన్నిధికి వెళితే ప్రేమ ఆప్యాయత అనురాగం ప్రతి ఒక్కరిలో అలవర్చు కొంటున్నారని భూమి మీద పాపం పెరుగుతుందని అందువల్లే యేసుక్రీస్తు ప్రభువు దేవుడు మానవ రూపంలో జన్మించి పాపుల నుండి రక్షణ కల్పించే దేవుడిగా ఒక్క ఏసుక్రీస్తు ప్రభువే ఉన్నారని క్రీస్తుని నమ్మిన వారు ఎవరు పాడవలేదని క్రీస్తు సన్నిధికి వస్తే సంతోషం మనశ్శాంతి దొరుకుతుందని టిడిపి డివిజన్ నాయకులు సర్పంచ్ పాణి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎలీషా రావు తో పాటు సంఘ పెద్దలు మోద, శ్రీనివాస్ రావు నూకరాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలతో కీర్తి ప్రతిష్టలు

ఆయుర్వేద వనమూలిక వైద్యులు జమాల్ ఖాన్

చింతూరు: క్రీడల్లో రాణించి కీర్తి ప్రతిష్టలు సాధించాలని, ఆటల్లోనే ఆరోగ్యం దాగి ఉందని ప్రముఖ ఆయుర్వేద వనమూలిక వైద్యులు జమాల్‌ఖాన్ అన్నారు. ఆదివారం సకీనా మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి యువత దురలావట్లకు లోనూ అటు సమాజానికి, ఇటు కుటుంబానికి ఇబ్బందికరంగా మారడం విచారకరమన్నారు. బాల్యం నుంచి ఆటలకు దూరమై, పిల్లల్లో ఆరోగ్యసమస్యలు తలెత్తడంతోపాటు ఆయుష్షును కూడా కోల్పోతున్నారన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి, క్రీడాస్ఫూర్తితో వ్యక్తిగతంగా తనకు అటు గ్రామానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యకరమైన ఆనందకరమైన భావితరాలను అందించాల్సిన కనీస బాధ్యత నేటితరంపై ఉందన్నారు. తన వంతు సాయంగా యువతకు క్రీడాసామగ్రి, ఆర్థికసాయం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అమల, చింతూరు ఎస్ఐ శ్రీనివాస్. కాంగ్రెస్ సీనియర్ నేత అహ్మద్ అలీ. సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్. ఎర్రంశెట్టి శ్రీనివాసరావు. తెలుగుదేశం నాయకులు ఎండీ.జహంగీర్. మల్లెల్లి వెంకటేశ్వరరావు. వైసిపి నాయకులు రామలింగారెడ్డి. జనసేన మండలాధ్యక్షులు మడివి రాజు, షకీనా సన్స్ అక్బర్. శౌకత్ అలీ. హసన్ అలీపాల్గొన్నారు.

# మెరుగైన పాలన జగన్‌తోనే సాధ్యం



శృంగవరపుకోట : మెరుగైన పాలన జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. 296వ రోజు పట్టణంలోని సచివాలయం-1 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకూ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తెలుసుకొని అక్కడికి అక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ, నాలుగేళ్ళలో అందించిన పథకాలు గురించి వివరించి మరోసారి తనను, జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్ అండ్ కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైసిపి మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, ఆవాల కృష్ణ, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, యలమంచిలి అప్పారావు, కొత్తూరు ఉల్లి శంకర్, తలారి అనంత్, మోపాడ కోటి, సీతంపేట అప్పలసత్యం, చింతల నారాయణమూర్తి, సరిపల్లి గణేష్, మాడెం వెంకటేష్, కోడూరు శ్రీను, సింహాచలం, సోషల్ మీడియా కో కన్వీనర్ మామిడి బుజ్జి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# శాంటా క్లాజ్ కి వినతిపత్రం అందజేసి సమగ్రశిక్ష ఉద్యోగుల నిరసన

కాకినాడ : బైబిల్ అంత పవిత్రమైన అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానన్న హామీని జగన్ అమలు చేసేలా మంచి బుద్ధిని ప్రసాదించమని క్రిస్మస్ సందర్భంగా ఇంద్ర పాలెం లాకులు అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి శాంతా క్లాస్ కి వినతిపత్రం అందించి మతాలకతీతంగా సమగ్రశిక్షా ఉద్యోగులు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎం.చంటిబాబు మాట్లాడుతూ.. మతాలకు ఖురాన్, బైబిలు, భగవద్గీత ఎంత పవిత్రమైనవో, రాజకీయ నాయకులకు అసెంబ్లీ అంత పవిత్రమైనదని, అంతటి పవిత్రమైన అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష హోదాలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేస్తానని జగన్ హామీఇచ్చి ఈరోజు అధికారంలోకి వచ్చాక మాటతప్పాడని విమర్శించారు. 12 సంవత్సరాల నుండి ఈ ఉద్యోగాలనే నమ్ముకుని పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులకు గత్యంతరం లేని పరిస్థితిలో కుటుంబాల పోషణ భారంగా మారడంతో, ఇచ్చే జీతాలు ఏమాత్రం సరిపోకపోవడంతో సమ్మెకు దిగాల్సిన పరిస్థితికి జగన్ ప్రభుత్వమే కారణమన్నారు. వాచ్మెన్ నుండి టీచర్ల వరకు ఎనిమిది రకాల కేటగిరిలలో పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులకు ఇదే తరహా పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులతో సమాన వేతనాలను చెల్లించాలని 2013లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయమంటుంటే జగన్ ప్రభుత్వం కోర్టు ధిక్కారానికి పాల్పడుతూ 8 నుండి 18 వేల లోపు మాత్రమే




చెల్లిస్తూ ఉద్యోగుల శ్రమను దోచుకుంటుందని, తక్షణం టైం స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని రెగ్యులర్ చేయాలని అప్పటివరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ఉద్యోగులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. శిబిరానికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, పివివి రమణలు మద్దతు తెలియజేసారు. జేఏసీ జిల్లా కార్యదర్శి నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు పివివి మహాలక్ష్మి, ఏ.లోవరాజు, సహాయ కార్యదర్సులు జి.నారాయణ, శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పి.రాజు, ఎం.గంగాధర్, రాధాకృష్ణ తదితరులు నాయకత్వం వహించారు.




# లివర్ చెడిపోయేందుకు ముఖ్య కారణాలివే..!

మన శరీరంలో లివర్ అత్యంత పెద్దదైన అవయవం. ఇది చేసే పనులు ఎంతో ముఖ్యమైనవి. మనం తిన్న ఆహారాన్ని జీర?ం చేయాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే నేటి తరుణంలో మనం తింటున్న అనేక ఆహార పదార్థాలు, పలు వ్యాధులు, అలవాట్లు లివర్ చెడిపోవడానికి కారణమవుతున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.




1. చక్కెర లేదా తీపి అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బ తింటుంది. చక్కెరను అతిగా తింటే అది శరీరానికి ఉపయోగం కాదు సరికదా, అది మొత్తం లివర్‌లోనే పేరుకుపోయి కొవ్వుగా మారుతుంది. దీంతో కొంత కాలానికి లివర్ పనితీరు మందగించి అది చెడిపోతుంది.

2. నేటి తరుణంలో ఆహార పదార్థాలను రుచిగా అందించడానికి వాటిలో మోనోసోడియం గ్లుటమేట్ అనే పదార్థాన్ని ఎక్కువగా కలుపుతున్నారు. దీంతో ఈ పదార్థం ఉన్న ఆహారాన్ని తిన్నప్పుడు అది మన శరీరంలోకి ఎక్కువగా చేరుతోంది. దీని ప్రభావం ఎక్కువగా పడడంతో లివర్ చెడిపోతోంది.

3. విటమిన్ ఎ ఉన్న ఆహారం తీసుకుంటే కంటి సంబంధ సమస్యలు ఉండవని అందరికీ తెలిసిందే. అయితే ఈ విటమిన్ శరీరంలో మోతాదుకు మించినా దాని ప్రభావం లివర్‌పై పడుతుందట. దీంతో లివర్ ఆరోగ్యం నాశనమవుతుందట.

4. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల కూడా కాలేయం త్వరగా చెడి పోతుంది. కూల్ డ్రింక్స్ లో ఉండే పదార్థాలు కాలేయాన్ని పని చేయకుండా చేస్తాయి.

5. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ద్రవాల శాతం అధికంగా పెరుగుతుంది. దాంతో కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఉప్పువల్ల రక్తపోటు కూడా వస్తుందనే విషయం తెలిసిందే.

6. చిప్స్ వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నా వాటిలో ఉండే విషపూరితమైన పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి వాటికి కూడా దూరంగా ఉండడం మంచిది.

7. అధిక బరువు ఉన్నవారు కూడా లివర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ డిసీజ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని సందరాల్లో లివర్ ఫెయిల్ అవుతుంది కూడా.

8. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారికి లివర్ వ్యాధులు వచ్చే అవకాశం 50 శాతం వరకు ఉంటుంది.

9. ఉప్పు ఎక్కువగా తింటే దాంతో బీపీ పెరిగి అది ఫ్యాటీ లివర్ వ్యాధికి దారి తీస్తుంది. కనుక ఉప్పును చాలా తక్కువగా తినడం మంచిది.

10. యాంటీ డిప్రెస్సెంట్స్, మూడ్ స్టెబిలైజర్స్, కార్టికోస్టెరాయిడ్స్, పెయిన్ రిలీవర్స్ వంటి పలు రకాల మెడిసిన్‌లను దీర్ఘ కాలం వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందులను వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

11. క్యాన్సర్ చికిత్స కోసం చేసే కీమోథెరపీ వల్ల కూడా లివర్ చెడిపోతుంది.

12. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వ్యాధులు వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించి చికిత్స చేయించుకోకపోయినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

13. పేగుల్లో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడి అవి తీవ్రతరమైనా లివర్ చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది.

14. క్రిమి సంహారక మందులను వాడి పండించిన కూరగాయలు, పండ్లను తింటే వాటితో ఆ మందులు కూడా మన శరీరంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ మందులు లివర్‌పై ప్రభావం చూపిస్తాయి.

# కళ్లకు వ్యాయామం తప్పనిసరి



**రోజంతా** ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి. కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పుడప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్లు జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్న చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది.

ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

# క్యారెట్ వల్ల పొందే అదనపు ప్రయోజనాలు

**రోజూ** మనం తీసుకునే కూరగాయలలో ఎన్నో విటమిన్లు మన శరీరానికి లభిస్తున్నం దువల్లే మనం ఆరోగ్యంగా ఉండ గల్గుతున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాటిలో క్యారె ట్‌ను మించింది మరొకటి లేదు. క్యారెట్‌లో ఎన్నో విటమిన్లతోపాటు మన జీవనాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా వున్నాయి. విటమిన్లు, ఖనిజాలు రెండింటి ఉత్తమ సమతౌల్యంగల కూరగాయ క్యారెట్. తాజా క్యారెట్‌లో మనశరీరానికి అత్యంత ముఖ్యంగా కావలసిన 12 ఖనిజ లవణాల సమతౌల్యాన్ని మనం ఇందులో చూడగలం. మితంగా ఉపయోగపడే పరిమాణ ములో క్యారెట్ విటమిన్ బి.సి.జి లను ఇస్తూ శరీరానికి అవసరమైన పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, సోడియం, మాంగనీస్, సిలికాన్, అయోడిన్ లతో పాటు సల్ఫర్, భాస్వరం, క్లోరిన్ వంటి ఖనిజాలను సరఫరా చేస్తుంది. అతి ఉత్తమమైన, సహజమైన కాల్షియం (సున్నం) చక్కటి సమతౌల్యాన్ని అద్భుతంగా ఇది ఇవ్వగలద. క్యారెట్ ప్రయోజనాలు మహిళ కంటే, పురుషులకే ఎక్కువగా ఉన్నాయడంలో ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే పురుషులు, రోజూ ఒక ఆపిల్ తినడం కంటే ఒక క్యారెట్ తినడం వల్ల గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు అంటారు.

పురుషులుతీసుకొనే ఆహారాల్లో మార్కెట్లో ఉండే అన్ని వెజిటేబుల్స్ లో కంటే క్యారెట్స్ లో అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయి. ఆ ప్రయోజనాలేంటని మనకు ఆశ్చర్యం కలగవచ్చు?క్యారెట్ లోని బీటాకెరోటిన్ స్త్రీలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా అధిక ప్రయోజనాలను అంధిస్తుంది. ఆహారనిపుణల ప్రకారం, ఈహెల్తీ వింటర్ వెజిటేబుల్ ను కనీసం వారంలో రెండు సార్లు తీసుకోవాలని అంటున్నారు.

ఈ వింటర్లో ఎదురయ్యే అన్ని ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచే శక్తి సామర్థ్యం క్యారెట్స్ లో పుష్కలంగా ఉంది. క్యారెట్స్‌ను ముఖ్యంగా పురుషుల డైట్ లిస్ లో చేర్చుకోవడానికి ప్రధాన కారణాలేమిటి, వాటి ఆరోగ్యప్రయోజనాలేంటి అన్న విషయాన్ని తెలుసుకోండి. ప్రతి రోజూ క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల పురుషులకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా, 30 ఏళ్ళ వయస్సు దాటిన పురుషులు వారి రెగ్యులర్ డైట్ లో క్యారెట్ ను తప్పనిసరిగా చేర్చుకోవాలి. కాబట్టి, పురుషులు డైట్‌లో క్యారెట్స్ తప్పనిసరి తీసుకోవాలి.

**వీర్యకణాలను మెరుగుపరుస్తుంది:** ఆరోగ్యనిపుణుల ప్రకారం క్యారెట్ లోని అనేక విటమిన్లు, మినరల్స్, కెరోటినాయిడ్స్ పురుషుల్లో వీర్యకణాల క్వాలిటీని మెరుగుపరచడానికి సహాయపడుతం దిని చెబుతున్నారు. కాబట్టి, ఫ్యామిలీ కోసం ప్రయత్నించే వారు వారానికొకసారి క్యారెట్స్ జ్యూస్‌ను తీసుకోవాలి.

**జీర్ణక్రియ:** క్యారెట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . పురుషులు ఎవరైతే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతు న్నారో వారు, వారి రెగ్యులర్ ఆహారంలో రోజుకు రెండు సార్లు క్యారెట్స్ ను జోడించండి.

**స్టొమక్ డిజార్డర్:** పురుషులకు క్యారెట్స్ చాలా ఆరోగ్యకరం. పురుషుల్లో వచ్చే అన్నిరకాల డిజార్డర్స్ ను క్యారెట్స్ నివారిస్తుంది. పురుషుల్లో గ్యాస్ట్రిక్ సమస్యను చాలా తేలికగా నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించుటకు:** పురుషులకు క్యారెట్ యొక్క బెస్ట్ బెనిఫిట్, వారిలో కొలెస్ట్రాల్ ను తగ్గించాడానికి సహాపడుతుంది. ప్రతి రోజూ డిన్నర్ తర్వాత ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ ను తీసుకోండి.

**కళ్ళ ఆరోగ్యానికి :** పురుషులకు ఈ వింటర్ వెజిటేబుల్ యొక్క ముఖ్య ప్రయోజన కంటిచూపును మెరుగుపరుస్తుంది. కంటిచూపును మెరుగుపచడంతో పాటు దీర్ఘకాలిక చూపును మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** గుండెను ఆరోగ్యంగా ఉంచి, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుంది. యారెట్ గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుంది. గుండెల్లో మంటగా ఉంటే క్యారెట్‌ను ఉడకబెట్టండి. దానిని చల్లార్చిన తర్వాత ఒక కప్పు రసంలో ఒక చెంచా తేనెను కలిపి సేవించండి. దీంతో గుండెల్లో మంటగా ఉంటే అది మటుమాయం అవుతుంది.

**దంత సంరక్షణకు:** క్యారెట్ల జ్యూస్ వల్లా, క్యారెట్‌ను పచ్చిగా అలాగే తినడం వల్లా నోటి అల్సర్ నివారణ సాధ్య మవుతుంది. క్యారెట్, టమోటా, బత్తాయి పండ్ల రసాలను సమపాళ్ళలో తీసుకుని రెండు నెలల పాటు క్రమం తప్పకుండా వాడి నట్లయితే, నోటి అల్సర్‌నున పూర్తిగా నివారించవచ్చు.

**వ్యాధినిరోధక శక్తి పెంపునకు:** క్యారెట్‌లో రక్తహీనతను పోగొట్టే గుణం ఉంది. రక్తహీనతకు కూడా క్యారెట్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అధిక పోషక విలువలుండటం వల్ల క్యారెట్‌లో రోగ నిరోధక శక్తి కూడా అధికంగానే ఉంటుంది. ఇందులోని రోగ నిరోధకశక్తి వలన కఠినమైన మొండి రోగాలు, దీర్ఘ వ్యాధులకు సైతం చెక చెప్పవచ్చునం టున్నారు డాక్టర్లు.

# పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?

**నేటి** ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.

ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.



కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్ల తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కనే సమస్య కిడ్నీలో రాళ్ల.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జ్యూా మీా=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

**జిల్లా ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు.**

**– జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున.**

విశాఖపట్నం, : క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని కలెక్టర్ డా. ఎ .మల్లిఖార్జున జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. "యేసుక్రీస్తు" గొప్ప మహనీయుడు, శాంతి దూత అని పేర్కొన్నారు. శత్రువులను మిత్రులుగా మార్చి, వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. జిల్లాలోని క్రిస్టియన్ సోదర, సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# స్ట్రీట్ లీగ్‌లో రామ్‌చరణ్ జట్టు



ముంబయి: ఇండియన్ స్ట్రీట్ ప్రిమియర్ లీగ్ (ఐఎస్‌పీఎల్)తో టాలీవుడ్ హీరో రామ్ చరణ్ చేతులు కలిపాడు. ఈ టీ10 టెన్నిస్ బాల్ లీగ్‌లో హైదరాబాద్ జట్టును సొంతం చేసుకున్నారు. "ఐఎస్‌పీఎల్‌లో హైదరాబాద్ జట్టుకు యజమానిగా మారినందుకు సంతోషంగా ఉంది" అని 'ఎక్స్'లో రామ్ చరణ్ ప్రకటించాడు. హైదరాబాద్‌తో పాటు ముంబయి, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, శ్రీనగర్ జట్లు ఐఎస్‌పీఎల్‌లో బరిలో దిగుతున్నాయి. బాలీవుడ్ స్టార్లు అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, హృతిక్ రోషన్ వరుసగా ముంబయి, శ్రీనగర్, బెంగళూరు జట్లను కొనుగోలు చేశారు. వచ్చే ఏడాది మార్చి 2 నుంచి 9 వరకు ముంబయిలో ఐఎస్‌పీఎల్ జరుగుతుంది.

# నగర ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు

**– నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**



విశాఖపట్నం, డిసెంబర్ 24: నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నగర ప్రజలందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలియజేసారు. నగర ప్రజలందరు ఒకరి పట్ల ఒకరు ప్రేమ, క్షమ, దయ కలిగి ఉండి కలిసి మెలిసి ఆనందముగా ఈ క్రిస్మస్ పండగను జరుపుకోవాలని అందరికీ హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండగ నాడు యేసు క్రీస్తు ప్రభు వారి చల్లని దీవెనలు ఈ నగర ప్రజలందరికి కలగాలని ఆమె ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు భారీ స్పందన

- ఆన్ లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు జిల్లా లో 546 దరఖాస్తులు
- జిల్లా స్థాయి ఇళ్ల స్థలాల మంజూరు కమిటి ఏర్పాటు
- 2024 జనవరి 6 తో ముగియనున్న ఆన్ లైన్ గడువు
- నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జర్నలిస్టులకు సూచన.

(website: www.ipr.ap.gov.in)

**జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లిఖార్జున**



విశాఖపట్నం, డిసెంబర్ 25: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం గత నెల 23న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా విశాఖ జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు 546 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి 6 తో గడువు ముగుస్తున్నందున, అర్హులైన జర్నలిస్టులందరూ అన్ లైన్ ద్వారా ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. (website: www.ipr.ap.gov.in)

వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని తెలిపారు. వచ్చిన ధరఖాస్తులన్నింటిని జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం జిల్లా స్థాయి కమిటికి సమర్పించడం జరుగుతుందన్నారు.

జిల్లాలో జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు అయిందని, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఐపీఆర్వో, ముగ్గురు జర్నలిస్టులు (1) కె. రాఘవేంద్ర రెడ్డి, బ్యూరో చీఫ్, సాక్షి (2) వి.కమలాకర రావు, స్పెషల్ కరస్పాండెంట్, ది హిందు (3) ఎన్. రవిచంద్ర, బ్యూరో చీఫ్, ఎన్ టీవీ సభ్యులుగా జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించిందని తెలిపారు. కమిటి వెరిఫికేషన్ చేసిన అనంతరం పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలకు అర్హులైన జర్నలిస్టుల తుది జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు.

అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ విలువ ప్రకారం 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# నిరంకుశత్వం, దురహంకారాన్ని సమర్థిస్తోంది : ఖర్గే



న్యూఢిల్లీ : రాజ్యసభ చైర్మన్ లేఖ నిరంకుశత్వాన్ని, దురహంకారాన్ని సమర్థిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌కి రాసిన లేఖకు ఖర్గే సోమవారం ప్రత్యుత్తరమిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసేందుకు, పార్లమెంట్ నిబంధనలను విధ్వంసం చేయడానికి, రాజ్యాంగం గొంతు నొక్కేందుకు అధికార పార్టీ ప్రతిపక్ష ఎంపిలపై సస్పెన్షన్ 'ఆయుధాన్ని' అనువైన సాధనంగా ఎంచుకుందని మండిపడ్డారు. రాజ్యసభ చైర్మన్ లేఖ పార్లమెంటు పట్ల మోడీ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని, దురహంకారాన్ని సమర్థిస్తోందని అన్నారు. ధన్‌ఖర్ లేవనెత్తిన పాయింట్లను ప్రస్తావిస్తూ.. తమ ఆందోళనను నిష్పాక్షికంగా మరియు తటస్థంగా పరిశీలించాలని కోరారు. ప్రత్యేకాధికార తీర్మానాలను కూడా ప్రతిపక్షాల నోరు నొక్కేందుకు ఆయుధంగా వినియోగించిందని, ఇది పార్లమెంట్‌ను అణగదొక్కేందుకు పాలక వర్గం ఉద్దేశపూర్వకంగా రూపొందించిన విధానమని అన్నారు. మోడీ ప్రభుత్వం ఎంపిలను సస్పెండ్ చేయడం ద్వారా 146 మంది ఎంపిల ఓటర్ల గొంతుకలను సమర్థవంతంగా మూయించిందని అన్నారు. సభకు సంరక్షకుడిగా, పార్లమెంటులో తమ ప్రభుత్వం జవాబుదారీగా ఉంచే ప్రజల హక్కును చైర్మన్ కాపాడాలని మల్లికార్జున్ ఖర్గే అన్నారు.

# వాణిజ్యం, ఉపాధే లక్ష్యంగా ఉత్తరాంధ్ర రైతులతో చర్చ

**- గేదెల శ్రీనుబాబు**



రాజాం (విజయభాను న్యూస్) ఉత్తరాంధ్రలో సుమారు 30 లక్షల ఎకరాల సాగు భూమి ఉంటె, కేవలం 12 లక్షల ఎకరాలు మాత్రమే సాగులో ఉందని, నీటి కొరత కారణంగా 18 లక్షల ఎకరాలు నిరుపయోగంగా ఉన్నాయని. సమృద్ధిగా నీటి వనరులు ఉన్నప్పటికీ, కాలువలు లేకపోవడం వల్ల 200 టిఎంసిల సామర్థ్యంలో 25 టిఎంసిల నీటిని వినియోగిస్తున్నమని గేతెల శ్రీనుబాబు అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం సమావేశంలో గేదెల శ్రీనుబాబు మాట్లాడుతూ, వ్యవసాయ పురోగతికి అడ్డు తగిలే కలిగించే క్లిష్టమైన సమస్యలను ప్రస్తావించారు. పల్సస్ గ్రూప్ ఉత్తర ఆంధ్ర ఆర్థిక వ్యవస్థను మార్చేందుకు సామూహిక నిబద్ధతను నొక్కి చెబుతూ ఒక కార్యక్రమాన్ని నిర్వహించిందని అన్నారు. వ్యవసాయం, ఆహార ఆధారిత పరిశ్రమల ద్వారా లక్షల ఉద్యోగాలను సృష్టించడం, ఆర్థిక స్థితిగతులను పునర్నిర్మించడం, స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించడంపై దృష్టి కేంద్రీకరించబడిందని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వాణిజ్య పంటల సాగులో స్థానిక రైతులకు, వారి పిల్లలకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరాన్ని గేదెల శ్రీనుబాబు నొక్కిచెప్పారు. మరియు వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా దేశవ్యాప్తంగా ఉత్పత్తులను విక్రయించడానికి వారి పిల్లలకు ఏ1, డిజిటల్ మార్కెటింగ్ లో శిక్షణ అవసరమని చెప్పారు. యూరోపియన్ వ్యవసాయ సాంకేతికతలను, వస్తువులను ఎగుమతి చేసే లక్ష్యంతో యూరోపియన్ బిజినెస్ టెక్నాలజీ సెంటర్ ఎస్టాబ్లిషమెంట్ కోసం గేదెల శ్రీనుబాబు ప్రణాళికలను చెప్పారు. ఈ ప్రయత్నంలో స్థానిక విశ్వవిద్యాలయం, ఒక పరిశోధనా, సాంకేతికత బదిలీ కేంద్రం ద్వారా పల్సస్ సంస్థ కృషి చేస్తుంది, ఆంధ్రప్రదేశ్ రైతులకు అనేక అవకాశాలను అందజేస్తుంది అని చెప్పారు. తద్వారా వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడానికి ఉపయోగ పడుతుంది అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డ్రోన్ సాంకేతికత, అధునాతన వ్యవసాయ పద్ధతులను కలిగి ఉంటుందని అన్నారు. జీపసీఎస్ %ఱూ%-ఆధారిత ఫీల్డ్ మ్యాపింగ్ మరియు రిమోట్ సెన్సింగ్‌తో సహా, పంట దిగుబడిని ఆప్టిమైజ్ చేయడానికి మరియు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి యూరోపియన్ వ్యవసాయ పద్ధతులకు మన రైతులకు శిక్షణ ఇచ్చి సాగు చేయాలి అన్నారు. 50,000 మంది రైతులు, వారి పిల్లలు శ్రీకాకాళం , రాజాంలో ఈ ఈవెంట్‌లలో చురుకుగా పాల్గొన్నారన్నారు, ఈ కార్యక్రమం సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి, ఐక్యంగా ముందుకు సాగటానికి , ఉత్తరాంధ్ర వ్యవసాయానికి సుసంపన్నమైన భవిష్యత్తు అందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ప్రారంభంను విజయవంతం చేయండి

**పరవాడ ఎంపీడీవో హంసుందర్రావు**



పరవాడ :-నేడుఉదయం 11.00 గంటలకు పరవాడ గ్రామంలో తహసిల్దార్ ఆఫీసు కి దగ్గర లో గల ఏపీఐఐసీ గ్రౌండ్ నందు ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ష్టాత్మకం గా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీ లను ప్రారంభం జరుగుతుందని పరవాడ ఎంపీడీవో హంసుందర్రావు పేర్కొన్నారు.. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ హాజరై ఈ యొక్క ఆటల పోటీ లను స్థానిక మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీను వాసరావు జడ్పీటీసీ పీ.ఏస్.రాజు తో కలిసి ప్రారంభించెదరు అని అన్నారు . కావున మండలంలో గల వైస్ ఎంపీపీ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నామినేటెడ్ పార్టీ పదవులలో వున్న నాయకులు మండల పార్టీ ముఖ్య నాయకులు జెసి యస్ కన్వీనరు మరియు సచివాలయ కన్వీనర్లు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు , మండల పార్టీ కార్యకర్తలు గ్రామ పార్టీ నాయకులు పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో హేమ సుందర్ రావు కోరారు..

# దక్షిణ మండల టెన్నిస్ పోటీలకు గీతం జట్టు



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో డిసెంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు మచిలీపట్నంలోని కృష్ణా విశ్వ విద్యాలయంలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల విశ్వవిద్యాలయాల పురుషుల (సౌత్‌జోన్) టెన్నిస్ పోటీలకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ యు.విజయకుమార్ తెలిపారు. జట్టు మేనేజర్‌గా గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ ఎస్.శ్రీనివాస్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గీతం జట్టుకు కెప్టెన్ గా వి.గౌతమ్ వ్యవహరిస్తారని సభ్యులుగా పి.బి.శ్రీకార్తిక్, ఎన్.కుసాల్ వర్మ, కె.శ్రీరంగ రిషిత్, కె.నాగసాయి వెంకట రోహిత్ ఎంపికయ్యారని తెలిపారు. 27వ తేదీన మొదటి పోటీ హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టుతో గీతం జట్టు తలపడనున్నది అని తెలిపారు.

# 'రెజ్లింగ్' నుంచి రిటైర్మెంట్.. బ్రిజ్ భూషణ్ కీలక ప్రకటన



ఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య నూతన ప్యానెల్‌ను కేంద్రం సస్పెండ్ చేసిన వేళ.. డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కీలక ప్రకటన చేశారు. రెజ్లింగ్ వ్యవహారాల నుంచి తాను రిటైర్మెంట్ తీసుకున్నట్లు చెప్పారు. కొత్తగా ఎన్నికైన ప్యానెల్ దీనిని చూసుకుంటుందని తెలిపారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలతోపాటు ఇతర అనేక బాధ్యతలు తనపై ఉన్నాయన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమైన అనంతరం బ్రిజ్‌భూషణ్ ఈ మేరకు మాట్లాడారు."నేను 12 ఏళ్లపాటు రెజ్లింగ్‌కు సేవలందించాను. అది మంచో, చెడో.. కాలమే సమాధానం చెబుతుంది. ప్రస్తుతం నేను రెజ్లింగ్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నా. క్రీడలతో నా సంబంధాన్ని తెంచుకుంటున్నాను. డబ్ల్యూఎఫ్ఐ వ్యవహారాలను కొత్తగా ఎన్నికైన సంఘం చూసుకుంటుంది. నాపై అనేక ఇతర బాధ్యతలున్నాయి. లోక్‌సభ ఎన్నికలు కూడా సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రీడా రాజకీయాలకు దూరంగా ఉంటాను' అని బ్రిజ్‌భూషణ్ వ్యాఖ్యానించారు. నడ్డాతో భేటీ సందర్భంగా రెజ్లింగ్ వ్యవహారాల ప్రస్తావనేదీ రాలేదన్నారు.డిసెంబరు 21న నిర్వహించిన డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికల్లో బ్రిజ్ భూషణ్ సన్నిహితుడైన సంజరు సింగ్ అధ్యక్షుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే.. కొత్త ప్యానెల్‌ను కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ ఆదివారం సస్పెండ్ చేసింది. అండర్-15, అండర్-20 జాతీయ రెజ్లింగ్ పోటీలను హడావుడిగా నిర్వహించేందుకు సిద్ధం కావడాన్ని తప్పుపట్టింది. అయితే.. యువ క్రీడాకారులు తమ కెరీర్‌లో ఒక ఏడాదిని కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఈ పోటీలను త్వరగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నట్లు బ్రిజ్ భూషణ్ తెలిపారు.మరోవైపు.. సమాఖ్య వ్యవహారాల పర్యవేక్షణ కోసం తాత్కాలిక ప్యానెల్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐవోఏ)ను క్రీడామంత్రిత్వ శాఖ కోరింది. అథ్లెట్ల ఎంపిక సహా డబ్ల్యూఎఫ్ఐ వ్యవహారాల నిర్వహణ, నియంత్రణ బాధ్యతలు ఈ తాత్కాలిక కమిటీ చూస్తుందని 'ఐవోఏ' చీఫ్‌కు రాసిన లేఖలో పేర్కొంది. "కొత్త ప్యానెల్‌పై డబ్ల్యూఎఫ్ఐ మాజీ ఆఫీస్ బేరర్ల ప్రభావం నేపథ్యంలో.. దాని పాలన, సమగ్రత విషయంలో ఆందోళనలు తలెత్తుతున్నాయి. దీని పరిష్కారానికి ఐవోఏ తగు చర్యలు తీసుకోవాలి" అని తెలిపింది.

# తమిళనాడులో ఈడీ అధికారులపై కేసు నమోదు




చెన్నై: తమిళనాడు పోలీసులు.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ED) అధికారులపై కేసు నమోదు చేశారు. ఈడీ అధికారులు తమ విధులకు ఆటంకం కలిగించారంటూ డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్, అవినీతి నిరోధక శాఖ (డీవీఏసీ) అధికారులు చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకొన్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని మదురైలో ఈడీ అధికారిగా పని చేస్తున్న అంకిత్ తివారీని లంచం కేసులో ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో భాగంగా డీవీఏసీ అధికారులు తనిఖీల నిమిత్తం స్థానిక ఈడీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ సోదాలు చేస్తున్న సమయంలో ఈడీ అధికారులు తమను అడ్డుకున్నారని డీవీఏసీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com